THE ANDHRA PATRIKA, MADRAS



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARARAO

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త.
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చు రు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

Regd No M 1118 | సంపుటం 37. సంచిక నెం 279 వికృతి సం॥ పుష్య శు॥ తృతీయ బుధవారం 10-1-1951 | విడిపత్రిక వెల 1 అణా.

ఓసాన్, సువాన్లవద్ద చైనా, కొరియా కమ్యూనిస్టుసేనల కేంద్రీకరణ

'సోవియెట్ రష్యాజిత్తులమారిసామ్రాజ్యవాద ప్రతిఘటనకు యుద్ధసన్నాహాలు అవసరం'

శాసనసభలకు ట్రూమన్ సందేశం

వాషింగ్టన్, జనవరి 8: "యుద్ధావసరాలకు తగిన సన్నాహాలను జరపటంకోసం ప్రతిపాదించబడే చర్యలను అమెరికన్ కాంగ్రెస్ శీఘ్రమే సానుకూలం చేయాలి అవసరమయితే సంపూర్ణ యుద్ధ సన్నాహాలను చేయటానికికూడా అమెరికా తగిన జాగ్రత్త తీసుకుంటున్నది 35 లక్షల సైనికబలాలను రంగంలో దింపటానికి వీలయేట్లుగా, సాయుధబలాలను త్వరత్వరగా నిర్మిస్తున్నది," అని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు అమెరికన్ కాంగ్రెసుకి 'రాజ్య పరిస్థితి' అన్న పేరుతో ఒక సందేశం ఇస్తూ హెచ్చరించారు

రష్యా ప్రపంచాధిపత్యమును దిగివదలి, దాని కోసం రష్యా అమెరికామీద దాడి చేయకక్కరలేదనీ, అమెరికా మిత్రులందరినీ దగ మింగి, ముడి పదార్థాలు దొరకకుండా చేస్తే చాలనీ, అది పూనుకుండా చేయటం కోసం మిత్ర దేశాలన్నిటికీ అమెరికా తోడ్పడాలనీ అయన అన్నారు.

ట్రూమన్ ప్రసంగంలో తీసికింది అంశాలు ఉన్నవి -

"సోవియట్ రష్యా ప్రపంచాధిపత్యమును పూనుకున్నది. జార్ చక్రవర్తుల సామ్రాజ్యవాదంపోయి, దాని స్థానంలో అంతకన్నా జిత్తులమారీ బలిష్ఠమూ అయిన సోవియట్ సామ్రాజ్యవాదం వచ్చినది. దానివల్ల మన స్వాతంత్ర్యమే కాక, మనవుని స్వేచ్ఛకి శాంతి ఇచ్చే ప్రపంచం కూడా జారిపోయే ప్రమాదం వచ్చినది మన జాతీయ భద్రతకి అవేది ఇతర 'స్వతంత్ర' జాతుల భద్రతకి మీద ఆధారపడి ఉన్నది వాళ్ళకు మన అవసరం ఎంత ఉన్నదో, మనకు వాళ్ళ అవసరం అంత ఉన్నది.

ప్రపంచాధిపత్యం సాగించుకోటం కోసం రష్యా అమెరికామీద దండెత్తక్కరలేదు మన మిత్రులందరినీ దిగిమింగి, మనని ఒంటరిగా చేస్తేచాలు ప్రపంచంలో ఉన్న స్వతంత్రదేశాల అంగబలాన్నీ, పరపదం సంపదా రష్యా తనవశం చేసుకుంటే మనకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతుంది.

పశ్చిమయూరపును రష్యాస్వాధీనపరచుకుంటే సోవియట్‌లకు లభించే ఉక్కు మూడింతలు పెరుగుతుంది, బొగ్గు రెండింతలు అవుతుంది ఆఫ్రికా, ఆసియాలలోని స్వతంత్రదేశాలు రష్యా పాలబడితే మనకు ఎంతో అవసరంకావలసి ఉన్న లేక, ముడి పదార్థాలు లభించకుండా పోతాయి మన ఆటంబాంబు మూలపదార్థమయిన యురేనియం కూడా లభించదు. యూరప్, ఆసియాల అంగబలాన్ని రష్యా కూడగట్టుకుంటే, ఎన్నడూ మనం ఎదుర్కోలేని సైనికశక్తి రష్యాకు ఏర్పడుతుంది అప్పుడు యుద్ధం లేకుండానే, కేవలం తన ఆర్థిక సైనికబలం వల్లనే రష్యా ప్రపంచాన్ని ఇష్టం వచ్చినట్లు ఆడించగలుగుతుంది

అంగుబల్ల మనం ప్రపంచంలో ఉన్న స్వతంత్రజాతులను వదలిపెట్టకూడదు మన మిత్రులను రష్యాబారిన పడకుండా రక్షించటానికి మనం తగిన చర్యలు తీసుకోవాలి

(1) 'స్వతంత్ర' ప్రపంచానికి ఆర్థిక సహాయం చేయటం, (3) ఉత్తర అట్లాంటిక్ ఒప్పందంలో మనం మరింత బలంగా ఉండి ప్రయత్నించినందుకు సమితిని విమర్శించక్కరలేదు"

కొమింటాంగ్ చైనా ప్రతినిధి డా॥ సియాంగ్ మాట్లాడుతూ చైనా ప్రజాప్రభుత్వాన్ని దురాక్రమణదారుగా పైకి తరగా నిరసించాలనీ, ఆప్రభుత్వం కాకి వస్తుందన కోటం పొరబాటనీ, ఆ ప్రభుత్వానికి సమితిలో మాట్లాడే అవకాశం ఉన్న కొద్దీ దానికి లాభకరమనీ, ఇప్పటికే సమితిలో విభేదాలను కలిగించగలిగినదనీ హెచ్చరించారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి పాక్‌కూడా సమితి సభ్యులంతా ఏకంగా నిలవాలని హెచ్చరించారు పోటింగులో బ్రిటిషు ప్రతిపాదన వెగ్గినది

(8-వ పేజి చూడుడు)

1951 లో కూడా ఆహార సబ్సిడీలు

—(•)—

దేశముఖ్ హామీ

బొంబాయి జనవరి 8: "రాష్ట్రంలో ఆహార సబ్సిడీలను ఇచ్చే పద్ధతిని నిలుపు చేయటంలేదు అంతేకాక ఈ ఏడు ఆహార దిగుమతులు ఎక్కువగా ఉన్నందు వల్ల, ఇంకా ఎక్కువ సబ్సిడీలను ఇవ్వటానికి సిద్ధపడటానికి ఏర్పాటు చేయబడ్డది" అని కేంద్ర ఆర్థికమంత్రి చింతామన దేశముఖ్‌గారు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

ఈయన ఈనేల గంటన్నరసేపు ఇద్దరు బొంబాయి మంత్రులతో ఆహార శేషింగు సబ్సిడీలను కేంద్రం ఇచ్చే విషయమై చర్చించారు ఎన్నికల కేసులో సాక్ష్యంఇచ్చే నిమిత్తం ఈయన ఇక్కడకు వచ్చారు

అయితే కేంద్రప్రభుత్వం బొంబాయి రాష్ట్రంతో బొంబాయి, పూనా, అహమ్మదాబాద్ షోలాపూర్ నగరాల రేషనింగుకిమాత్రమే సబ్సిడీ ఇస్తుందని ప్రకటించబడుతున్నది.

చైనాపై చర్యకు ప్రతిపాదన

గురువారంవరకూ వాయిదాకు సమితి రాజకీయ సంఘ ఆమోదం: బ్రిటిష్ సూచనకు సమ్మతి

లేక సక్సెస్, జనవరి 8. కొరియా సమస్యపై చైనామీద తీవ్ర చర్యలు తీసుకునేముందు, 'గౌరవ'పూర్వకమయిన పరిష్కారాన్ని సాధించటానికి మరొక్క ప్రయత్నం జరపాలనీ, అందుకోసం తీవ్రచర్యలు తీసుకునే విషయాన్ని సమితి రాజకీయ సంఘం ప్రసుతానికి గురువారం వరకూ వాయిదావేయాలనీ, బ్రిటిష్ ప్రతినిధి జెబ్ చేసిన ప్రతిపాదనను రాజకీయ సంఘం నేడు ఆమోదించింది.

సోవియట్ ప్రతినిధి మాలిక్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఈ విధంగా ఉద్ఘాటించారు: "కొరియా సమస్య పరిష్కారం కావాలంటే ఏమిచేయాలో పీపుల్స్ చైనా సోవియట్ యూనియన్‌కూడా ఎప్పుడో స్పష్టపరచిఉన్నది కొరియాలో ఉన్న విదేశీసేనలన్నీ విరమించటం, వివాదపరిష్కారాన్ని కొరియన్ ప్రజలే వదలి వేయటం జరిగినప్పుడే ఆ సమస్య పరిష్కారం అవుతుంది ఇది జరిగినప్పుడే అసియా ప్రజలు యుద్ధవిరామం కొరినందు దక్షింపబడతారు"

బ్రిటిష్ ప్రతిపాదనకు 5 వోట్లు వ్యతిరేకంగానూ, 44 అనుకూలంగానూ వచ్చినవి 7 గురు ప్రతినిధులు తటస్థంగా ఉన్నారు.

బ్రిటిషు ప్రతినిధి జెబ్ తీవ్రచర్యలు తీసుకునే ఉద్యమాన్ని వాయిదా వేయాలని కోరుతూ ఈక్రింది విధంగా వాదించారు.

"సమస్యాపరిష్కారానికి ఉన్న వివిధ మార్గాలను పరిశీలించి వ్యవధిని యుద్ధ విరమణసంఘానికి ఇచ్చేనిమిత్తం ఈ విధంగా వాయిదా వేయవలసి ఉన్నది ముందు యుద్ధ విరమణ, అతర్వాతి క్రమక్రమంగా సైనిక ఉపసంహరణ, అతర్వాతి తొలగింపులు—ఈ విధంగా ఇజిప్టు ప్రతిపాదించిన అంశాలు వారి పథకాన్ని అనుసరించటం మంచిది ఈపథకానికి పెకింగ్ అంగీకరించక పోయినప్పటికీ, సమితి అనుసూత్రాలకు అంగీకరించినట్లు కాళిలా ఉండటంమంచిది. సమస్యను గౌరవప్రదంగా పరిష్కరించటానికి మరొక్క ప్రయత్నంచేసి వ్యవధిని ఇవ్వటం కోసం, చైనాపై చర్యలు తీసుకునే ఉద్యమాన్ని గురువారం వరకూ వాయిదా వేయాలి సమాధానం పుదుర్చుకుని పెకింగ్ ప్రభుత్వం తో సౌమ్యంగా ఉండి ప్రయత్నించినందుకు సమితిని విమర్శించక్కరలేదు"

కొమింటాంగ్ చైనా ప్రతినిధి డా॥ సియాంగ్ మాట్లాడుతూ చైనా ప్రజాప్రభుత్వాన్ని దురాక్రమణదారుగా పైకి తరగా నిరసించాలనీ, ఆప్రభుత్వం కాకి వస్తుందన కోటం పొరబాటనీ, ఆ ప్రభుత్వానికి సమితిలో మాట్లాడే అవకాశం ఉన్న కొద్దీ దానికి లాభకరమనీ, ఇప్పటికే సమితిలో విభేదాలను కలిగించగలిగినదనీ హెచ్చరించారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి పాక్‌కూడా సమితి సభ్యులంతా ఏకంగా నిలవాలని హెచ్చరించారు పోటింగులో బ్రిటిషు ప్రతిపాదన వెగ్గినది

'ప్రపంచ శాంతికి తోడ్పడగలమనే ఆశాభావంతో నేను లండన్ వచ్చాను'

భారతప్రతినిధికార్యాలయ-సత్కారసభలో నెహ్రూప్రసంగం

లండన్, జనవరి 8 · ప్రపంచయుద్ధం సంభవించకుండా చేయడానికి, ప్రపంచశాంతికి కృషిచేస్తున్న శక్తులకు తోడ్పడవచ్చుననే ఆశతో కామన్వెల్తు సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్‌కు తాను వచ్చినట్లు భారతప్రధాని పండిత నెహ్రూ నేటిరాత్రి ఇక్కడ భారత ప్రతినిధి కార్యాలయంవారి విందులో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఈ విందుకు 1500 మందికిపైగా భారతీయులు హాజరైనారు

నెహ్రూ ఇంకా యిలా చెప్పెను ఆ ఆశాభావంతో నే నిక్కడకు వచ్చితిని అదే ఆశాభావంతో మేమంతా కృషిచేయుచున్నాము

"ప్రపంచంలో ఏ దేశపు ప్రజలుకాని, ప్రభుత్వంకాని యుద్ధం వాంఛించడంలేదు అయినప్పటికీ ఉద్రేకానికి, అనూయా ద్వేషాలకు లొంగి, మనం యుద్ధానికి అభిముఖంగా పోవుచున్నాము యీ చర్యలను విరమించుకుని, యుద్ధం సంభవించకుండా చేయడానికి మనం ప్రయత్నించవలసి ఉన్నది

"ఆసియాలో ఎన్నో గొప్ప మార్పులు వస్తున్నవి వాటిలో ప్రధానమైనది చైనా విప్లవం! దీనిని ప్రపంచం గుర్తించి తీరవలసి ఉన్నది. ఆసియాకు బలబల ఉన్నదాన్ని మార్పులను గుర్తించడంలేదు, పాశ్చాత్య ప్రాతిపథికాలనే అనుసరించుచున్నారు"

అంతేకాకుండా హిందుస్తానీలో భారతదేశంగురించి ప్రసంగిస్తూ, పండిత నెహ్రూ ఇలాచెప్పెను —

"స్వాతంత్ర్య సముపార్జన అంతరం భారతదేశం అంతర్జాతీయ సమస్యలలో జోక్యం చేసుకోవటంకూడా, జాతీయసమస్యల పరిష్కారానికి కృషిచేయడం మంచిదని దలచేవారు ఉండవచ్చును

"ప్రపంచంలో పరిస్థితులు జాగ్రాటికి మార్పుచెందుతున్న సమయంలో ఇతరసమస్యల పరిష్కారం విషయంలో తనకుకూడా బాధ్యతఉన్నదని భారతదేశం గుర్తించితీరాలి ఇతరదేశాలలో మనం ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను గుర్తించి తీరవలసి ఉన్నది. ఆసియాకు బలబల ఉన్నదాన్ని

8-వ పేజి చూడుడు

37-వ అక్షాంశంవద్ద చేరిక

త్రిముఖదండయాత్ర ఫలితంగా వోన్జూనగరపతనం: చక్రబంధంలో పడకుండా సమితిబలాలనిర్గమనం

టోకియో, జనవరి 9: సువాన్, ఓసాన్‌నగరాల చుట్టుపట్ల ఉత్తరకొరియా, చైనాకమ్యూనిస్టులు తమసైన్యాలను కేంద్రీకరించి కట్టుదిట్టంగా బలపరుచుకుంటున్నారు సమితిసేనలు వోన్జూదాటి కమ్యూనిస్టులు ముందుకు రాకుండా అరికట్టడానికి పశ్చిమరంగంలో సంసిద్ధంగా వుండి యుద్ధాన్ని సాగిస్తున్నాయి

ప్రస్తుతం వోన్‌జూకు తూర్పున, దక్షిణాన యుద్ధం జరుగుతున్నది.

సూవాన్‌కు దక్షిణంగానూ, తూర్పుగానూ కమ్యూనిస్టులు తమ బలాలను భాగాలు కేంద్రీకరిస్తున్నట్లు సమితి కమాండర్ జనరల్ పేర్కొంటున్నారు. ఇక్కడేగాక ఓసాన్‌కు పశ్చిమంగానూ, సూవాన్-ఇంచాన్ రోడుమీదుగా సూసూదా కమ్యూనిస్టుబలాలు కేంద్రీకృతాలు అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి

అమెరికన్ విమానాలు ఇవ్వాళ్ల ఉదయం తిరిగి దండయాత్రలను ప్రారంభించాయి. ఈ దాడులు ముఖ్యంగా సేవూల్, ప్యాంగ్యాంగుల రిడుమధ్యన్న మహదారులమీద జరుగుతున్నాయి.

నిన్నటిరోజున జరిగిన దాడుల ఫలితంగా 1550 కమ్యూనిస్టు వాహనాలు [illegible] కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్న ధవళాలు 120 దాకా కొట్టివేయబడుతున్నాయి విమానాధికారులు పేర్కొంటున్నారు.

మధ్య రంగంలో విజృంభణ

మధ్యరంగంలో సమితి శ్రేణుల ముఖ్యభాగాన్ని భేదించి ముందుకు దూసుకొని పోవడానికి కమ్యూనిస్టు సేనలు విశ్వప్రయత్నం చేస్తున్నవి. వోన్జూనగరం దగ్గరగా అనేక దాడులు జరుగుతున్నవి. వోన్జూకు దక్షిణంగా 7 మైళ్ల దూరాన జరిగిన దాడిలో సమితి సేనలను కమ్యూనిస్టులు 1200 గజాల వరకూ వెనుకకు తరిమి వేశారు

ఓసాన్ ఆక్రమణ

కొరియా యుద్ధంలో 38 వ అక్షాంశాన్ని నేవూల్ వద్ద అధిగమించిన చైనా, ఉత్తరకొరియా కమ్యూనిస్టు సైన్యాలు నేడు 37 వ అక్షాంశాన్ని చేరుకొన్నాయి.

నేడు ఈ సైన్యాలు వోన్జూ, ఓసాన్ నగరాలను ఆక్రమించుకొన్నాయి ఓసాన్ నేవూల్‌కు 80 మైళ్ల దూరంలో వుంది వాన్‌జూ 45 మైళ్ళ దూరంలో వుంది సేయూకు వాన్‌జూకు మధ్యదూరం 110 మైళ్లు ఇది మంచిమాటలి ప్రదేశం ఇక్కడనుంచి కమ్యూనిస్టులు పశ్చిమంగా మరలి అమెరికన్ అష్టమ సైన్యం అటకట్టించినా, కట్టించే మార్గాలేం కనిపిస్తున్నది

కమ్యూనిస్టులు కొండలమీదుగా మూడు ప్రక్కలనుంచిచచ్చి వాన్‌జూను చుట్టుముట్టారు, రెండురోజులుగా ఈ నగరంకోసం తీవ్రపోరాటం సాగుతూనే వుంది సమితి కవిత్రులు అగ్నివర్షాన్ని కురిపిస్తూనే వున్నాయి అయినా కమ్యూనిస్టులు చొక్కచేయక, తూర్పు, పశ్చిమ, ఉత్తర దిశల నుంచి వచ్చి వరకాన్ని ఆక్రమించుకొన్నారు. ఈ నగరం పతనం అయిపోయిన తరువాత సమితిబలాలు కమ్యూనిస్టుల చక్రబంధం నుండి తప్పించుకోడానికి అతి త్వరగా తిరోగమించాయి

తూర్పుతీరంలో సమితిబలాలన్నీ 88 అక్షాంశాన్ని దాటి తూలపడి, పూర్వ నిర్దిష్టాన్ని రక్షించే ప్రదేశాలకు మరుతున్నాయి.

సమితిఫైటర్లు బైట్‌బాంబర్లు, సూపర్ ఫోర్టులు, నేడు కొరియామీద 150 దాకా సంచారాలు చేశాయి ఆ తరువాత వాతావరణ స్థితి బాగుండని కారణంగా అవి యెట్టిదాడులకు తిరిగి వేశారు.

కొరియా యుద్ధం వార్తలపై సెన్సార్ నిర్బంధాలు

టోకియో, జనవరి 8 గత మూడు వారాలలో కొరియా యుద్ధానికి సంబంధించిన వార్తలపై సెన్సార్ నిర్బంధాలు అధికమైనవి. బ్రిటిషు సైన్యాలుకాని, సమితి సైన్యాలలో మరే దేశానికి చెందిన దళంకాని కొరియాలో ఉన్న పరిస్థితులను వాటిని గురించి అధికారంగా చెప్పడం అధికారిత్యా నిషేధం కాగా

టోకియోలోని విలేఖరులు పంపే వార్తలను సెన్సార్ చెయ్యడంలో ఆలస్యం జరగడం లేదు. కాని, అట్టడు సైన్యకేంద్ర కార్యాలయంనుండి విలేఖరులకు వార్తలు పంపడంలో కొండమీదుగా కంటబడకపోవడం ఆలస్యమౌతున్నది

సెన్సార్ నిబంధనల సమయ పరదడంలో అధికారులకు చిక్కులు కలుగుతున్నవి విలేఖరులు ఆ నిబంధనలను విమర్శించుచున్నారు

సైన్యాలకు వ్యూహాక్రమం గురించికాని, సంబంధాల గురించికాని తెలుసుకోవడానికి అధికార వివరణలు తప్ప మరొక ఆధారమేమీ లేదు.

టిబెట్ రాజధానిలోని భారత ప్రతినిధి

న్యూఢిల్లీ, జనవరి 8 టిబెట్టుకు వెళ్లిన భారత ప్రతినిధివర్గానికి నాయకుడైన డాక్టరు యస్ నింహాగారికి లాసాలో నే ఉండిపోవలసిందిగా భారతప్రభుత్వం సలహాయిచ్చి నట్లు అధికార రీత్యా యిక్కడి వల్లడింపబడింది లాసాలో అంతా సవ్యంగానే, ప్రశాంతంగానే నడుస్తున్నట్లు డాక్టరు నింహాగారు తెలిపారు టిబెటు పదవి పెట్టి రాజలసీందిగా నింహాగారిని భారతప్రభుత్వం వారు అడేశించినారని ప్రచురితమైనవార్త పచ్చి అబద్ధమని తేలిపోయింది.

దూరప్రాచ్య సమస్యలపై బెవిన్ షట్పూత్ర ప్రణాళిక

కమ్యూనిస్టుచైనాపరిగణన ప్రధానమని కామన్వెల్తుప్రధానులసభలో ప్రతిపాదన

లండన్, జనవరి 8: కామన్వెల్తు రాజ్యాల ప్రధాన మంత్రులు నేడిక్కడ జరిపిన సమావేశంలో కొరియా, కమ్యూనిస్టు చైనా సమస్యల పరిష్కారానికి ఒక పథకం ప్రతిపాదించడం జరిగినది

ఒక నివేదికరూపంగా బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ సమర్పించిన ఆ పథకంలో ప్రధానమైన ఆరు సూత్రాలు ఉన్నవి.

(1) కమ్యూనిస్టు చైనాను గుర్తించి! ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం కల్పించడము (2) కొరియాలో యుద్ధం విరమించడము (3) ఉభయ పక్షాల ఆధీనం క్రింద ఉన్న ప్రాంతాల మధ్య తటస్థ ప్రాంతం ఏర్పాటు చేయడము (4) కొరియాకొరకు ఒక ఐక్యరాజ్య సమితిసంఘం నియమించడము (5) చైనా సైన్యాలను, సమితి బలాలను క్రమంగా కొన్ని దశలలో కొరియానుండి ఉపసంహరించడము (6) ఐక్య కొరియా స్థాపన విషయంలో స్వతంత్రము, నిష్పాక్షికమైన ప్లెబిసైట్ జరపడము.

దూర ప్రాచ్యంలోని విషమ పరిస్థితిపై ప్రధాన మంత్రులు జరిపిన చర్చలకు ప్రాధాన్యతగా ఉన్న ఈ పథకం గురించిన విషయాలను అతి రహస్యంగా ఉంచడమైనది

కాని, ఈ పథకంలోని ఒక సూత్రంపై కమ్యూనిస్టు చైనా పరిగణనకు అనుకూలంగా ఉన్న దేశాలకు, ప్రతికూలంగా ఉన్న దేశాలకు చాలా తీవ్రమైన విభేదాలు ఏర్పడినవని అభిజ్ఞవర్గాలవారు ఈ రాత్రి చెప్పుచున్నారు.

చర్చావివరాలు

కామన్వెల్తు ప్రధాన మంత్రులు నేడిక్కడ సమావేశమై, దూరప్రాచ్య సమస్య ఆసియా రాజ్యాలకున్న విభేదాలు తొలగించి ఏకాభిప్రాయం కుదిర్చేనిమిత్తం జరుగుతున్న చర్చలను చాలవరకు కొనసాగించినట్లు అధికారవర్గాలవారు చెప్పుచున్నారు

ప్రపంచయుద్ధమే సంభవించే పక్షంలో ఇతర ప్రాంతాలకు అత్యధికమైన ప్రాధాన్యం ఈయవలసినప్పటికీ, ప్రస్తుత సమయంలో మాత్రం దూరప్రాచ్యం ప్రపంచానికి అపాయకరంగా ఉన్నదని ప్రధాన మంత్రుల అభిప్రాయం

కమ్యూనిస్టు చైనాను రాష్ట్రమును చేసి నట్లు ప్రకటించాలనే ప్రతిపాదన పైకూడా ప్రధాన మంత్రులు నేడు చర్చలు జరిపారనీ, ఈ విషయంలో నిర్ణయము తీసుకొనలేదనీ అధికార రీత్యా తెలుస్తున్నది.

ఫార్మోజా సమస్యపైనా, కొరియాలో యుద్ధవిరమణకు రాయబారాలు జరుపవలసిన విధానాలనురించికూడా చర్చలుజరిగినవి నేటి సమావేశం 80 నిమిషాలపేపు జరిగినది.

నేటి అపరాహ్నం జరిగిన ఈసమావేశంలో కామన్‌వెల్తువ్యవహారాల పార్లమెంటరీ ప్రధాని లియోనార్డ్ అలీఖాన్ పాల్గొనెను.

ఉన్నత బ్రిటిష్ సైనిక సలహాదారులు కూడా ఈ సమావేశంలో పాల్గొనిరి.

కొరియా యుద్ధపరిస్థితి, యుద్ధతంత్రదృష్ట్యా ఫార్మోజాకున్న ప్రాధాన్యము, దూరప్రాచ్యంలో పరిస్థితి సంబంధించిన ఇతర విషయాలను గురించి కూడా ప్రధాన మంత్రులకు నివేదించినట్లు తెలుస్తున్నది

దూరప్రాచ్య వ్యవహారాలు, చైనాలను గురించి ప్రధాన మంత్రులు శుక్రవారంకూడా ప్రారంభించిన సంభాషణలను కొనసాగించడానికి వారు తెలియపరచిన విషయాలు ఉపకరిస్తాయని తెలుస్తున్నది

పదేశంపట్టిన కారణంచేత ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ నేటి సమావేశంలో పాల్గొనలేదు. ఆయన తరుపున ఎరిక్ బోరిసన్ పాల్గొనెను.

కమ్యూనిస్టుచైనా పరిగణన ఈ సమావేశంలో ప్రధాన సమస్యగా పరిణమించినది. యుద్ధ విరమణకు చైనా అంతిమంగా నిరాకరించినట్లయితే, చైనా దురాక్రమణ చేసినట్లు ప్రకటించమని కోరుతూ 22 సమితి సభ్యదేశాలకు అమెరికా పంపిన సందేశమే దీనికి కారణం

కామన్వెల్తురాజ్యాలన్నీ ఈ విషయంలో ఒక విధానం అనుసరించవలసిన అవసరమున్నదని సమావేశంలో కొట్టిచెప్పడం జరిగినది.

దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి ప్రాతిపదికగా కమ్యూనిస్టు చైనాను పరిగణించి తీరవలసినదేనని బెవిన్, నెహ్రూలు వాదించినట్లు తెలుస్తున్నది

అమెరికాకు భిన్నమైన వైఖరిని కామన్వెల్తు అవలంబిస్తున్నదనే అభిప్రాయం కలుగనీయకూడదని ఆస్ట్రేలియా, న్యూజిలాండులు స్పష్టం చేసినవి

కెనడా అమెరికా విధానాన్నే అనుసరించుచున్నది దక్షిణాఫ్రికా చైనాకు విరుద్ధంగా ఉన్నది ఇండియా, బ్రిటన్‌లు ఆ రాజ్యాల వైఖరులను మార్చలేక పోతున్నవని పరిశీలకులు తెలుచుచున్నారు.

కొరియాయుద్ధ విస్తరణ విరోధంపై ఏకాభిప్రాయం

లండన్, జనవరి 9: కామన్వెల్తు ప్రధాన మంత్రులు లండన్‌లో ఈ రోజున జరిపే సమావేశంలో, దూరప్రాచ్యం విషయమై ఏకగ్రీవంగా ఒక విధానాన్ని అనుసరించడం సాధ్యమయ్యేటి కానది నిర్ణయించగలరని తెలుస్తున్నది

చైనా పరిగణన విషయంలో విభేదాలు ఉన్నప్పటికీ, కొరియా యుద్ధం విస్తృతం కాకుండా నిరోధించాలన్న విషయంపై ప్రధాన మంత్రు లందరికీ ఏకాభిప్రాయమున్నది. అంతేకాక, ప్రస్తుత సమయంలో త్వరపడి చర్యలు తీసుకోవడంవల్ల అంతిమ పరిష్కారం సాధ్యంకాకుండా పోతుందని కూడా వారు తెలుచుచున్నారు

1952 లోపుగ నేపాల్ రాజ్యాంగ పరిషత్తు స్థాపన

7 గురు ప్రజా ప్రతినిధులకు మంత్రిపదవులు: తిరుగుబాటుదారుల క్షమాభిక్షకు రాణా షరతులు

ఖట్మాండు, జనవరి 8: త్రిభువన వీర విక్రమషంహా రాజేంద్రులు తిరిగి నేపాల సింహాసనాన్ని అధిష్ఠిస్తారు. ఆయనచే నే దాకా, అనుచే నియమించబడిన ఒక రీతిలో రాజ్యవ్యవహారాలను చక్కదిద్దుతూ ఉంటారు

నేపాల్ ప్రధాని మహారాజా మోహన సంషేర్ జంగ్ బహదూర్ నేటిసాయంత్రం ఖట్మాండూలో యీ ప్రకటనచేస్తూ, నేపాల్ ప్రభుత్వం 1952 సంవత్సరంలోపల రాజ్యాంగాన్ని నిర్మించేనిమిత్తం రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేస్తుందని స్పష్టం చేశారు.

ఇక ఈ మధ్యకాలంలో 14 మంది మంత్రులలో ఒక శాశ్వతిక ప్రభుత్వం రాజ్యవ్యవహారాలు చక్కదిద్దుతూ వుంటుందని, ఈ శాశ్వతిక ప్రభుత్వంలో 7 గురు ప్రజాప్రతినిధులుకూడా వుంటారని, ఇది సమిష్టి శాసనసభ క్యాబినెట్ ప్రభుత్వంలాగా వ్యవహరిస్తుందని ఈ ప్రకటన తెలియజేస్తున్నది. కొత్తే, ఈ ప్రభుత్వంఎట్టి అరమరికా లేకుండా వెంటనే ఏర్పాటు చేయబడుతుంది.

ఈ ప్రకటనలో విప్లవకారులకు క్షమా విక్షను పెట్టడానికి కొన్ని షరతులు విధించబడినాయి ఒకటి, వారు ఆయుధాలను విడిచిపెట్టి; రెండు, కార్యనిర్వహణ పద్ధతులకు నీళ్లు వదలాలి; మూడు, యుద్ధాన్ని విరమించాలి. ఈ క్షమా వ్యవహారం రాజకీయ ఖయిదీలపట్ల కూడా అనువర్తిస్తుంది కాని, హత్యలు, గృహదహనాలు బందిపోట్లు సాగించినవారి పట్లమాత్రం అనువర్తించదు.

నేపాల్ ప్రధాని చేసిన ఈ ప్రకటన మూలంగా పరిస్థితులలో మార్పువచ్చినట్లు విప్లవ సంయోజకులు గుర్తించబోవడం లేదు నేపాల్ కాంగ్రెస్ కాలూకు వాయకులు ఒకరు లక్నోలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు ఆయన పొల్పాలాట్టి రాజధాని కాన్‌పేజ్ నుంచి నేడే లక్నోకు వచ్చారు

జనరల్ రుద్రమషంశీర్ జంగ్ బహదూర్ రాణా నాయకత్వవ విప్లవాన్ని నాశనిస్తున్న ఈ సైన్యాలు ఖట్మాండులో ప్రవేశింప నిశ్చయించుకొన్నాయని, సైగా నేపాల్ ప్రధాని గృహం సింహద్వారాలు కూడా వదిలి పరుచుకోవాలని అని ఉద్దేశించారు ఆయన వెల్లడి చేశారు నేపాల్ కాంగ్రెస్ ప్రధాని తన ప్రకటనలో విధించిన షరతులను అంగీకరించేదాకా ఈ వ్యవహారం ఇట్లాగే కొనసాగుతుందని కూడా ఆయన విమర్శించారు

అయితే ఢిల్లీలోని అధికార వర్గాలవారు

(8-వ పేజి చూడుడు)

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ పుష్య శు॥ తృతీయ
1951 సం॥ జనవరి 10 బుధవారం
బు॥ తృతీయ సా 5-38 వని రా 1-6 కే వర్జ్యం ఉ 7-40 కు

శు॥ దవితి జనవరి 11 గురువారం
గు॥ చవితి వ 4-10 కత్ర సా 12-38 వర్జ్యం వ 8-10 ల 9-44 కు

ఆంధ్రపత్రిక

ఓరులేయవి యొనరించిన నరవర, యప్రియము తనమనంబున కగు దా నొర్వులకునవినియకునికి పరాయణము పరమధర్మపథముల కెల్ల.
(మహాభారతము)

విశ్వావసు సం॥ పుష్య శు॥ తృతీయ బుధవారం

ప్రజాస్వామ్య విజయం

నేపాల్ సమస్త అన్ని వర్గాలకు తృప్తికరంగా పరిష్కారమైంది భారత ప్రభుత్వం అనుసరించిన నిర్దుష్ట విధానమూ, అవలంబించిన దృఢ వైఖరి నేపాల్ వ్యవహార శుభాంతమునకు ప్రధాన కారణము అయినా భారత ప్రభుత్వ సలహాను, ఆఖరు క్షణంలోనైనా అంగీకరించి భారత నేపాల్ దేశముల భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరంగా పరిణమింపగల పరిస్థితిని నివారించిన నేపాల్ ప్రధానమంత్రి అభినందనీయుడు. టిబెట్‌లో కమ్యూనిస్టు చైనాకూడా ఇదే విధానాన్ని అనుసరించిఉంటె దూరప్రాచ్య పరిస్థితులు ఇంతగా విషమించి ఉండేవి కాదు.

పెన్వంటనే మంత్రివర్గాన్ని విస్తృతంచేసి, ప్రజా ప్రతినిధులకు సమ ప్రాతినిధ్యం కల్పించాలని భారత ప్రభుత్వం రెండేళ్లుగా రాణా ప్రభుత్వాన్ని హెచ్చరించుతూ వచ్చింది ప్రధానమంత్రి మోహన్ షంషర్ జంగ్ మొదటనే ఈ సలహాను పాటించి ఉంటే పరిస్థితులు ఇంతగా విషమించి ఉండేవిగాదు. విషమించిన పరిస్థితిని చక్కజేయడం అంత సులభమూగాదు. నేపాల్ కాంగ్రెస్ ప్రముఖుడు ఒకడు 'భూమండలం ప్రకటన'పై వ్యాఖ్యానిస్తూ తమ స్వాతంత్ర్యపోరాటాన్ని ఇంతలో విరమించమని ప్రకటించెను కాంగ్రెస్ అవలంబిస్తున్న ఈ వైఖరికి నేపాల్ ప్రధానమంత్రి విధానమే కారణం.

అయినా ఇప్పుడు గతాన్ని విస్మరించి ఉజ్వల భవిష్యత్తుకు రూపు రేఖలు దిద్దటానికి నేపాల్ ప్రజలకు మంచి అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని బుద్ధిపూర్వకంగా గానీ, అవ్యక్తంగానైనా ఎవరు వారవిడచినా అట్టివారు నేపాల్‌కు ద్రోహంచేసిన వారే అవుతారు.

1952 వ సంవత్సరం ముగిసేలోపున సంస్థాన భవిష్యద్రాజ్యాంగాన్ని తయారుచేసే నిమిత్తం ప్రజా పరిషత్తును ఏర్పాటుచేయడానికి రాణా ప్రభుత్వం సమ్మతించింది ఈ కార్యక్రమం సాఫీగా గడువులోపున పూర్తికావాలంటే పెన్వంటనే ప్రజా ప్రతినిధులతో నేపాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం జరగాలి దాదాపు రెండు మాసాలుగా నేపాలీ కాంగ్రెస్ సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటం విరమణ జరిగితేగాని మంత్రివర్గ పునర్నిర్మాణం సాధ్యంగాదు.

మోహన్ షంషర్ జంగ్ బహదూర్ రాణా భారతప్రభుత్వం చేసిన ప్రతిపాదనలనన్నింటిని యథాతథంగా ఆమోదించెను. ప్రజా ప్రతినిధులు పూర్తిగా ప్రస్తుత మంత్రివర్గంతో సహకరించితేగాని ఈ ప్రతిపాదనలను అమలు జరపడం సాధ్యంగాదు। నేపాలీ కాంగ్రెస్ కోరిక లన్నింటినీ రాణా మంత్రివర్గం మన్నించింది

తమ ప్రతిష్ఠను సైతం పరిగణించక, తిరిగి త్రిభువన వీర విక్రమ సింగ్‌ను నేపాల్ రాజుగా మోహన్ షంషర్ జంగ్ బహదూర్ రాణా అంగీకరించెను నేపాలీ కాంగ్రెస్ ఇంతకంటే ఘనమైన విజయాలను మరే విధంగానూ సాధించ లేదు నేపాల్ రాజ్యాంగ సంస్కరణలను వెల్లడిస్తూ। ప్రధానమంత్రి చేసిన ప్రకటన ప్రజాస్వామిక విజయమన డానికి సందేహంలేదు.

ఈ పరిస్థితుల్లో నేపాలీ కాంగ్రెస్ వాస్తవిక దృష్టితో వ్యవహరించాలి పెంటనే ఇంతవరకూ సాగిస్తున్న ప్రజాపోరాటాన్ని విరమించాలి తమలో గత నాల్గుగైదేళ్లుగా ప్రబలుతూ వస్తున్న అంతఃకలహాలను సర్దుబాటు చేసుకొని పరిపాలనా బాధ్యతను స్వీకరించడానికి సన్నద్ధం కావాలి ప్రజానాయకులు బాధ్యతా నిర్వహణకు అనుకూలమైన పరిస్థితులను కల్పించుకొని, సిద్ధంకావడంలో జరిగే కాలహరణంవల్ల సంస్కరణలు అమలు జరగడంలోకూడా ఆలస్యం అనివార్యమగును.

ఈ ఏడాది బడ్జెట్‌లో నిరాశాజనక పరిస్థితి

ఆర్థికమంత్రి సూచన

బొంబాయి జనవరి 9 భారత ప్రభుత్వ ఆర్థికశాఖ మంత్రి శ్రీదేశ్‌ముఖ్ గారు నేడు ఢిల్లీకి విమానములో బయలుదేరి వెళ్లిరి

భారత ప్రభుత్వ బెడ్జెటు పరిస్థితి యేమైనను అభివృద్ధియైనదాయని పత్రికా ప్రతినిధులు ప్రశ్నింపగా వర్తమాన సంవత్సర పరిస్థితి అధ్వాన్నముగానే యున్నదని రాబోవు సంవత్సర పరిస్థితి ఆశాజనముగా చున్నదని దేశ్‌ముఖ్ గారు చెప్పిరి. ద్రవ్యోల్బణము యొక్క ఒత్తిడి తగ్గు సూచనలు కనిపించుచున్నవని, భారతదేశ విదేశవ్యాపారము పెరుగు సూచనలు కనిపించుచున్నవని ఆయన చెప్పెను.

కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా గారు నూడ ఆహ్వానములో నే ఢిల్లీకి వెళ్లిరి.

బర్మానుండి అధికంగా బియ్యం దిగుమతులు

దీర్ఘకాల ఒప్పందం సాధ్యమని శ్రీ మెహతాబ్ ప్రకటన

సిమెంటు కంట్రోలు ఎత్తివేయుటకు ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, జనవరి 8: ఆహారవస్తువుల దిగుమతులు ఎక్కువ చేయుటకు బర్మానుండి దిగుమతులు అధికముగా దక్షిణఇండియాకు అందజేయుటగూర్చి కాను స్వంతముగా శ్రద్ధ వహించునట్లు యూనియన్ పరిశ్రమల వాణిజ్యశాఖల మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ గారు వాణిజ్యవర్తక విషయములగూర్చి దక్షిణఇండియా వాణిజ్యమండలి సభ్యులతో చర్చచేసినపుడు వాగ్దానం గావించిరి.

బర్మాదేశంనుండి బియ్యము దిగుమతి చేసుకొనుట గురించి ఇండియా ప్రభుత్వం ఆదేశంతో దీర్ఘకాల ఒప్పందమును కుదుర్చుకొనవలెనని బర్మాప్రభుత్వం కోరినట్లు కూడా శ్రీ మెహతాబ్ గారు తెలుపుతూ దేశంలో ప్రస్తుతము ఆహారస్థితి చాలా క్లిష్టముగా నుంటున్నందున అటి ఒప్పందము చేసుకొనుటకు యిప్పుడు భారత ప్రభుత్వం బహుశా ఒప్పుకొనడం జరగవచ్చునని వెల్లడించిరి యూనియను ప్రభుత్వం ఆహారదిగుమతులవిషయమే గాక యితర వస్తువుల దిగుమతుల విషయమైకూడా ఆందోళన పడుచున్నదనిరి

సిమెంటు కంట్రోలును తొలగించుటకు యూనియన్ ప్రభుత్వం నిశ్చయించి యున్నదని వారు వెల్లడించిరి.

వస్త్రవ్యాపారము విషయంలో కంట్రోలుతీసి వేయుట ప్రస్తుతం సాధ్యపడే పని కాదనియు, కంట్రోలువల్ల కలిగే బాధలను సాధ్యమైనంతవరకు లాంగకేసి సక్రమముగా కంట్రోలును నిర్వహించుటకు తెలిపే సూచనలను పరిశీలించి అమలు పరించుటకు కాను సిద్ధమని రిటైలు వస్త్ర వ్యాపారస్థులకు లాభము 14% నుండి 2% పెంచవలెనను కోరికను సయితం పరిశీలింతుమనిరి

వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ బి విజయన్ సుబ్రహ్మణ్యం గారు సంఘము తరపున విజ్ఞప్తి అందజేస్తూ కంట్రోల్లవల్ల కష్టములను దేశంలో దుర్భర ఆహారస్థితి ఎదుర్కొనుటకు ఎక్కువ ఆహారవస్తువుల దిగుమతులు రప్పించవలసిన అవసరమును విన్నవించుకొనిరి రాజా ముత్తయ్యచెట్టి గారు వందనము లర్పించిరి.

దేశరక్షణలో ప్రాంతీయ సేన ప్రాధాన్యం

మాన్యశ్రీ బెజవాడ గోపాలరెడ్డి

రెండుతొలిజాలనుండి దేశమంతట ఈ హెరిటోరియల్ ఆర్మీ ప్రచార కలాపము చూచుచున్నాము మన ప్రజలకు దేశ రక్షా కార్యములో శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహము కలిగించు నిమిత్తము అన్ని రాష్ట్రములలోను ఈ వారములో మన సైన్యశాఖవారు తమ ప్రచార ప్రబోధములు చేయ పూనుకొనివారు

అయితే మీలో కొందరకు మన ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ ఒకటే రెండు నెలల క్రితము చెప్పినమాటలు జ్ఞాపకము వచ్చి కంకలు కలుగవచ్చును వీలువంబడి సైన్య వ్యయము తగ్గించవలసినదిగా రక్షణశాఖవారిని ప్రధానమంత్రి ఆదేశించుటయు, ఈ వారములో జరుగు ఈ సేవార్థచటియు అసంగతము కాదా అని మీరు విస్మరించవచ్చును ఇందులో అసందర్భము ఏమియులేదు ఆత్మస్తుతిగా కలుగు ఉద్రేకముమాట అటుంచి నిత్యకృత్యముగ దేశపరిరక్షణకు ఏయే ఏర్పాట్లు అవసరమో ఆలోచించుచున్నామని ప్రధానమంత్రి అప్పుడే పార్లమెంటులో నివేదించి యుండెను. మనము రాణువమీద పెట్టు ఖర్చులను ఆర్థికంటికి వ్యయమువలన ప్రజలకు సుఖావహమైన ఫలితార్థము కంటికి కన్పించదు చాలినంత ధనంలేని క్లేశమువలన వ్యయము చాలవరకు తగ్గించుకొనవలసినందున ఖర్చు తగ్గించుచని విధిలేక ఆర్థికశాఖవారు సేనానాయకులను అడుగవలసి వచ్చినది

అయితే ఇట్లడుగుట దేశపరిరక్షణ మనకు ఎంత ప్రాణప్రదమో, ప్రపంచములో ప్రజా శ్రేయోవలనవలన ఎంత భీతావహము కలుగుచున్నదో మన ప్రధానమంత్రికిగాని, ఆర్థికశాఖ వారికిగాని తెలియకపోదు, సైన్యావసరము వారికి బాగుగ తెలియును. గతయుద్ధములో గెలుపువచ్చి మునిగినప్పటికి ప్రపంచములో ఇంకను శాంతిప్రతిష్ఠ కొలదీ సర్వత్ర అనుమానములు, అపనమ్మకములు, భయభీతులు అలముకొని యున్నవి శాంతపద్ధతిని సమాధానపడుట, పంచాయితీలో తగవులు పరిష్కరించుకొనుట ఇంకను విహితమగుట లేదు మన దేశము మటుమాయా అంతఃకలహము లేకనో సాగుచుచే యున్నది. ఆ పక్షమువారికో, ఈ పక్షమువారికో ఉద్ధతిరాజ్యములు ఏవో ప్రోత్సహించుచున్నట్లు గట్టి అనుమానములు ఉన్నవి ప్రపంచయుద్ధపు కొరివి మంటలు ఇప్పటికి పూర్తిగ చల్లారనేలేదు, మళ్లకు చెరువు నేడున్న దేశాలలో ఇంకను కాజాలనుచు పొగలుగ్రక్కుచున్నవి అంతర్యుద్ధములో గెలిచిన కమ్యూనిస్టులు రాజ్యమైనది చైనా అయినను ఘోరోజా కమ్యూనిస్టు ప్రతిఘటనల పాస్తగతిమై యున్నది టిబెట్ స్వాధీనములోప్పి వశపడిపోయినది ఇందులో ఓడినవారు ఇది దుర్గయనుని, అవతలివారు ఇది అన్యప్రమేయంలేని స్వవిషయమని భావించుచున్నారు ఇండో-చైనా మలయాలలో క్షోభియింకను అణగలేదు. బర్మా, ఇండోనీషియాలు పూర్తిగా భద్రమైలేవు. బుద్ధభగవానుని జన్మభూమియగు నేపాళము గూడ కదనరంగమైనది. కాశ్మీరములో మనతో పాకిస్తాన్ తెచ్చుకొన్నతగవు, బర్మకాజ్య సమితిద్వారా గాని స్థానికసంప్రదింపులవలన గాని ఇంకను పరిష్కారము కాకయేయున్నది

సర్వసమర్థమైన సైన్యం అవసరం

అన్నిహంగులతోకలిగి సర్వ సమర్థమై, సుశిక్షితమైన సైన్యమునకు ఉండుటచాల అవసరము. పదేళ్ల క్రితమున్న నేడా అవసరము హెచ్చుగనున్నది. ఘనముగచెప్పతగిన జాయ నాశాలబలముల మన కిప్పుడు లేవు అనేక సంవత్సరములమీద చాల వ్యయములో కష్టపడి మనము పిటిని సంపాదించుకోవలసియున్నది ఉత్తరమున ఉచ్చ హిమాలయములు గాని, తూర్పు పడమర పొర్వతముల తీరములు గాని ప్రబలమగు నాయి నాశాలబలముల బారినుండి మనలను కాపాడజాలవు సముద్రములపైనుండియు, హిమాచలములపైనుండియు ఆపద పొంచియున్నది ఇరుగు పొరుగు దేశములలోని కల్లోలము ఎంత త్వరితమై వేధించుచున్నది మన ప్రధానమంత్రికి పాకిస్థాన్‌గా తెలియును తెలిసినప్పటికిని సైన్య వ్యయములో పొదుపు చూపించమని రక్షణ మంత్రియగు సర్దార్ బల్దేవసింగును అడుగక తప్పలేదు మన దేశస్థులందరును ఈసంగతిని ఇక్కడగా గ్రహించవలెను ఉపద్రవము ముంచుకొని వచ్చినప్పుడు పెద్దసయిన్యము బారులు తీరియుండుట చాల అగత్యమే. అయినను అందునిమిత్తము అంతపెద్దసయిన్యమును ఇప్పటినుండియు ధరించుట మనకు అలవాటైన పని, అందువల్లనే వ్యయము తగ్గించుటకు పూనుకొనవలసి వచ్చినది దేశములోపల కల్లోలములు విజృంభించకుండ నివారించుటయు, బాహ్యశత్రువుల బాడినుండి కాపాడియు మన దేశ స్వేచ్ఛను సర్వతో భద్రముగ నిలిపియుంచుటకు ప్రతి భారతీయుడును ఉద్యుక్తుడై కంకణము కట్టుకొని యున్నాడని చెప్ప నక్కరలేదు మనకి బాధు దేశము, శాంతి మన కిప్సితము. ఇతర సీమలపైగాని, ఇతర వ్యాపార క్షేత్రములపైగాని మనము కన్ను వేయము అట్లని మనము మిగిలిన ప్రపంచముతో సంపర్కము లేకుండి విడిగ ఉండుట పొసగదు ఉద్ధత రాజ్యాలవారు మన పైకి ఎత్తిన రొమ్ము మనము రొమ్మిచ్చి నిలిచి ఆత్మరక్షణ చేసికోవలసుగనా, తిరగబడాయము ఏమని దేశభక్తులు ప్రశ్నింతురు. ఆర్థికశాఖవారు వివరించు క్లేశములు మన సయిన్యపాలనకు చక్కగా తెలియును మనపైతలులు మరి పన్నులభారము సహింపజాలరనియు వారికి తెలియును అన్నియు యోచించి వీరు చెప్పిన దేమనగా, మన సయిన్యమునకు బలి స్థమైన ఉప సయిన్యము ఒకటి ఏర్పరచవలెను స్వల్ప వ్యయవిధిలో ఈ ఉపసైన్యము సంసిద్ధము కాగలిగియుండవలెను ఇదే తిరణాపాయమని సైన్యపాలకులు నచ్చ చెప్పుచున్నారు చిరస్థాయిగా పెద్ద యెత్తున నిశ్చరసైన్యమును ధరించుటకు ఆర్థికముగ అశక్తులమని ముందే చెప్పియున్నాము. కనుక మామూలు సంరక్షణానంతరులు తీర్చి పెట్టుటలో కలిగినటి సుశిక్షిత సైన్యవ్యవస్థ నిత్యముగా ఉన్నను, తలలని తలంపుగా సంధించు కొందరలలో కొద్ది కోజాల వ్యవధానములో సేవాని పిలుపు విన గానే విరవిరా వచ్చి కాహుళ్యముగ యుద్ధకులు బారులుతీరి ఉపసేనగా ఏర్పడుటకు పూనుకొనుము కల్పించవలెను. ఈ ఉపసేనలో చేరువారు ఖాజాలోని సిపాయిలవలె నిత్యము కొలువుండరు భయము, ఆపద, దాడి, దండయాత్ర అనిపించినపుడు, అంతకుముందే శాంతికాలములో చక్కగా తిరిఫీదైన యువకులు యోధులుగ ముందుకు వత్తురు. భారీగా పర్వతో ముఖమైన ఆర్థిక పునర్నిర్మాణము దేశాభ్యుదయమునకు అవశ్యము కనుక అందునిమిత్తము సర్వశక్తుల పాటు బడవలసిన దృఢ గాత్రులు, స్ఫుర ద్రూపులు యువకులను వేలకొలది మామూలు కాలములోగూడ సైన్యములో బంధించి యుంచుటయు మనకే మేలు కాదు. వ్యవసాయము పరిశ్రమ, వ్యాపార వాణిజ్యములు, స్థిరముగ సుఖముగ సాగి దేశములో సంపదలు విలసిల్లి సముచితముగ ప్రజల జనులకు అందు బాటులోనికి కావలెనన్న యువబృందము కష్టించి, శ్రమకొలది తిరిఫీదైన సైన్యకావలెను చాల పెద్దసేనను ఆర్థికముగా మనము ధరించ గలిగినప్పటికి లక్షలాది దృఢయువకులను ఆర్థిక పునరుజ్జీవన కార్యక్రమమునకు కాకుండచే యుట యు శ్రేయస్కరము కాదు పైన వివరించినమాదిరి ఉపసేనను ఏర్పరచే యెడల మన యువజనులు బారి బారి ప్రాంతిక ముల లో బారి బారి వృత్తులు చేసికొనుచు యుద్ధపద్ధతిలో తిరిఫీదై, ఆస్త్రశస్త్ర ప్రయోగ ప్రవీణులై విపత్తు వచ్చినపుడు అక్కరకు వచ్చెదరు ఈ ఉపసేనలో చేరువారిని సాధారణముగా దేశము పిలుపల పంపరు. కాని ఖాజాలో సిపాయీలను ఏ యుద్ధరంగమునకైన పంపవచ్చును ఖాజాను ఉపాంగముగ బలిష్ఠమైన ఉపసేన ఏర్పరచవలెనని భారత ప్రభుత్వమువారు ఇటీవల పూనుకొని దీక్షగా పని చేయుచున్నారు. ఉపసేనలో చేరువారికి చక్కని తిరిఫీదునిచ్చి, తర్ఫీదు కాలమునకు వేతనమిత్తురు అభ్యాసము పూర్తికాగానే ఎవరి ఇళ్ళకు వారుపోయి మామూలు జీవయాత్ర సాగించవచ్చును. ఆపదలు ఎప్పుడో గాని రావు కాని వచ్చినప్పుడు మాత్రము దేశమంతటా లక్షలాదిగ్రామాలలో చెదురుగాఉన్న ఈ లక్షలాది యువజనులు పడుముగట్టి యోధులై దేశసంరక్షణకు పోరాడగలరు ఈ ఉపసయిన్యము కాగల ఆపదలోపమను ఉద్దేశించినది. ఏళ్ళతరబడి దీనిలో పని పట్టక పోవచ్చును. అయినను అపరము కలిగినపుడు లక్షలాది యువజనులను సంఘటన పరచగలమను విశ్వాసము, వ్యవస్థ మనకు ఉండవలయును. అట్లు సంఘటితమై ఆను ఉపసయిన్యమును ఇప్పుడు ఈ ప్రచారోద్యమములో ఎర్పరచగలమను విశ్వాసము మన కున్నది. పెనుకట్టున ఉపసేన కలదన్న భావము మన సిపాయీలకు ఉత్సాహ్యలు కాగలదు ప్రతిగ్రామములోను వృద్ధకాయులైన ప్రతియొక్కరు ఈ విధముగా యుద్ధ విధానములో తిరిఫీదైనపుడు తెలియకనే ప్రతిగ్రామము ప్రబల దుర్గము కాగలదు స్వల్పవ్యయవిధిలో పట్టికరించు కొనగలదు. ఈ విధముగా దేశస్థులను తిరిఫీదుచేసి పెట్టుకొన్న సుప్త బలశక్తుల వల్లనే గత యుద్ధములో పోలియట్ రష్యా జర్మన్ బాటలను ఎదుర్కొడ్డి నిర్జించి నిలువగలిగినదని. ఈ సుప్త బలమును హిట్లర్ తెలుసుకోలేకపోయెను.

ప్రాంతీయ సేన ప్రయోజనం

ఈ విధముగా దృఢ శరీరులను ప్రతివారిని యుద్ధ సమర్థులుగా చేసియుంచుటలో ఉపద్రవము వచ్చినపుడు ఆసేతు హిమాచలపర్యంతము కీలు యీనిట్లుగా ఇంటింట, గ్రామ గ్రామమున, ప్రతి మాగాణములో దండునిండి మన సేనావాహిని విక్రమించగలదు అంతే గాక నేడు కృశించి నీరసించిపోయిండి శరీర పాటవము తగ్గియున్న మనజాతి ఈ తిరిఫీదు వలన కోలుకొని, మన యువకులు కసరత్తు వ్యాయామములచే, అస్త్ర విద్య సాధనలచే శరీరమును గట్టి చేసుకోగలదు నిత్యము మీద ఇందువలన జాతికి స్వస్థి అపార లాభము కలుగును తిరిఫీదైన సిపాయిలు, పైనిను ఆ దేహదార్ఢ్యమున మిన్నగా మన్నుచేలే వారి సంతతియున్న ఇతరుల కన్న ఆరోగ్యముగ, దృఢముగ ఉందురు ఇట్లు క్రమేపి జాతి రూపు రేఖలే మారి, కొత్త ఆకారము, విగ్రహము, జవసత్త్వములు గోచరించ గలవు సయిన్య శిక్షణలో నేర్చుకొను విషయ విధేయతలు, ఆజ్ఞా పాలనము, పద్ధతి, కట్టడి, కట్టుబాటు, ఇంగితభావము, దేశభక్తి, నేర్పు, చాకచక్యము ఈ మొదలైన సద్గుణము లన్నియు తిరిగి ఇళ్ళకు పోయినపుడు నిత్య కృత్యములో తిప్పక ఫలించి వారి వ్యక్తిగత జీవితము, తద్రీత్యాయన సంఘము జాతివంతము కాగలవు వారి వారి వృత్తులలో గ్రాత్త మెలుకువ, నేర్పు, కొత్త పోకడ ప్రతిఫలించగలవు అదేగా కొత్త దురుకుదనము-చొరవతో, పట్టుదలతో బాధ్యత తెలిసి పనులు సరిగా చేయుటవలన వారికిని, మన దేశమునకును మేలు కలుగును సుశిక్షితులయిన ఈ యువకులు ప్రజలను చక్కగా సంఘటనపరచి వారి సేవోన్ముఖులకు కావించి దేశ కార్యములను సవ్యముగ, శీఘ్రముగ నిర్వర్తించ గలుగుదురు వీరు నియమపాలనమునకు స్వయముగ దృష్టాంతముగ నుండి మాటలచే కాక చేతలచే ఇతరులకు నచ్చ జెప్పి అవసరమైనపుడు పదినుండిని కూడ గట్టుకొని పెత్తనము వహించి పని చేయించగలరు రాజకీయముగ, సాంఘికముగ, వ్యక్తిగతముగ ఇట్లు ఏవిధాన చూచినను మన యువజనులందరును దేశభక్తి, కృపూరితులై హెరిటోరియల్ ఆర్మీలో శిక్షణ పొంది జాతిని బల సంపన్న మొనర్చుట కన్న నేడు దేశమునకు కావలసినది లేదు గ్రామములలో వివిధ వృత్తులు చేసికొని జీవించువారు, రైతులు, అడవిమీలు, భూభాగుందులు, కర్మకులు, ధనికులు, బ్యాంకరు, మెకానిక్కులు సకల జనులు పెద్దలుపిన్నలుఇట్లుతిరిఫీదైఅతోద్ధారణదశలో ధారణ చేయగలరు, తాము తరించి దేశమును తరింపజేయగలరు ఇట్లు యుద్ధ, సామర్థ్యము గడించు ప్రతివారును ముందుముందు రాగల ధియములనుండి మనలను కాపాడు అంగరక్షకులై మన కృతజ్ఞతి జ్ఞాపించగలరు వీరిని చూచి పెటుకొని దేశము నిశ్చింతగ నుండగలదు వీరిపైనే దేశము చాల ఆశలు పెటుకొన్నది

గ్రామాల్లో అరాచకశక్తుల ప్రతిఘటన

ఇటీవల మన తెలుగు దేశములో తుపాకులతో దుండగులు గ్రామములపై పడి ప్రజలను పీడించుచుండగా తిరిగి తిరిఫీదు లేకపోయినను బల్లెములు చేబట్టి గ్రామస్థులు రాత్రి వేళ కాపా కాయుచు ఎట్లు దుండగుల ఆటకట్టించిరో మనము పత్రికల్లో చూచినాము కొన్ని జిల్లాలలో పోలీసుశాఖ వారి విధముగ అద్భుత వ్యవస్థ చేసినారు ఇందువలన ప్రజలు ధైర్యము కోల్పోక నిబ్బరముగనుండి కమ్యూనిస్టుల చాటుమాటు జాబులకు వారిని పట్టుకొనుటకు పోలీసులకు చాల సాయపడినారు ఏమంత యెక్కువ తిరిఫీదు లేక పోయినా స్థానికముగ శాంతిభద్రతలకు ఇట్టి మేలు జరిగినపుడు దృఢకాయులందరకు ఆరు నెలల పాటు తిరిఫీదు నిచ్చి దేశమంతట ఈ మాదిరి గుప్త సైన్యము నేర్పాటు చేసినపుడు ప్రజల కైఖరి ఎంత మారిపోవునో, ఎంత గొప్ప మార్పులు దేశములో కాగలవో మనము ఊహించుకోవచ్చును మన పెద్దలు స్వరాజ్యము సాధించి మనకిచ్చినారు బాహ్యాభ్యంతర శత్రువుల నుండి శత్రువుల బారినుండి మన మీ రాజ్యమును కాపాడుకొనుట మన విద్యుక్త ధర్మము మన అనంతర తరము వారికి మనము ఉత్తర వారులము. ధృతి తప్పకుండా రాజ్య రక్షణచేసి తరువాతి వారికి అప్పగించవలసిన బాధ్యత మన పైనున్నది. ఈబాధ్యతను పరిగా నిర్వర్తించుము గాక పుట్టబోవు తరతరములవారు మనలను తప్పెన్నకుండునట్లు నడుచుకొందుము గాక ఇప్పుడే హెరిటోరియల్ ఆర్మీలో చేలాదిమంది మన విధాయకము నెరవేర్చి మన స్వాతంత్ర్య అఖండజ్యోతిని అక్షీణముగ జాజ్వల్యముగ మన సంతతికి మన సంతతి సంతతికి అనుస్రుతముగ అందజేసుచు గా। (ఆలిండియా రేడియో సౌజన్యంతో)

కాశ్మీరు సమస్యపై కామన్వెల్తు ప్రధానుల అనధికార చర్చలు

లండన్, జనవరి 8: కామన్వెల్తు ప్రధాన మంత్రులు నేటిరాత్రి అనధికారికత్వ పద్ధతిలో జరిపి, ఇండియా, పాకిస్తానులకు విరోధంగా ఉన్న కాశ్మీరు సమస్యపై చర్చిస్తారని ఇక్కడివారు విశ్వసించుచున్నారు కాని, ఆసమావేశంలో ఏయేరాజ్యాల ప్రధానులు పాల్గొనేది మాత్రం తెలియదు

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు

కామన్వెల్తు సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్ చేరుకున్న పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కు స్వాగతం ఎర్పరిస్తూ, అంతర్జాతీయ పరిస్థితి మహా విపత్కరంగా ఉన్న కారణంచేత కాశ్మీరు వివాదం పరిష్కారం కాగలదనే ఆశాభావాన్ని బ్రిటిష్ పత్రికలు ప్రకటించినవి

లండన్ 'టైమ్స్' ఇలా వ్యాఖ్యానించినది "కాశ్మీరులో ప్లెబిసైట్ జరిపే మరణంపై ఇండియా, పాకిస్తానులకు అంగీకారం కుదరలేదు అంగీకారం వల్ల అంతర్జాతీయ వ్యవహారాలలో తీవ్రమైన దేశాల ప్రాబల్యం కుంటుపడుతున్నది పైగా, ఆసియా, మధ్యప్రాచ్యాల భద్రతకు కామన్వెల్తు రాజ్యాలు తయారుచేసే ప్రణాళికలకు కూడా ఇది ప్రతిబంధకంగా ఉన్నది.

"స్వతంత్ర ఆసియా దేశాల సంఘం పరిగణించినంతకాలం దూరప్రాచ్య సమస్యల పరిష్కారం సాధ్యంకాదు"

కమ్యూనిజం ప్రతిఘటనకు కామన్వెల్తు రాజ్యాలే కాక, ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలన్నీ చేస్తున్న కృషికి కాశ్మీరు వివాదం ప్రతిబంధకమని "డెయిలీ టెలిగ్రాఫ్" వ్రాసినది.

1951 - 52 బడ్జెటు ప్రతిపాదనలు

ఆర్థిక స్థాయిసంఘ సమాలోచనలు

మద్రాసు, జనవరి 9 మద్రాసు మంత్రివర్గ ఆర్థిక స్థాయిసంఘంవారు నేడు పూనపాటి కుమారస్వామిరాజాగారి అధ్యక్షతను సమావేశమై 1951 52 బడ్జెటు ప్రతిపాదనలకుగూర్చి చర్చచేసిరి. పట్నంలో ఉన్న మంత్రులందరూ హాజరై పెద్ద ప్రాజెక్టు కార్యము ఉదృతం జరుగుచున్నందువలన తిరిగి పూర్తి సైన్యము నేర్పాటు చేసినపుడు ప్రజల కైఖరి ఎంత మారిపోవునో, ఎంత గొప్ప మార్పులు దేశములో కాగలవో మనము ఊహించుకోవచ్చును మన పెద్దలు స్వరాజ్యము సాధించి మనకిచ్చినారు బాహ్యాభ్యంతర శత్రువుల నుండి శత్రువుల బారినుండి మన మీ రాజ్యమును కాపాడుకొనుట మన విద్యుక్త ధర్మము మన అనంతర తరము వారికి మనము ఉత్తర వారులము. ధృతి తప్పకుండా రాజ్య రక్షణచేసి తరువాతి వారికి అప్పగించవలసిన బాధ్యత మన పైనున్నది. ఈబాధ్యతను పరిగా నిర్వర్తించుము గాక పుట్టబోవు తరతరముల వారు మనలను తప్పెన్నకుండునట్లు నడుచుకొందుము గాక ఇప్పుడే హెరిటోరియల్ ఆర్మీలో చేలాదిమంది మన విధాయకము నెరవేర్చి మన స్వాతంత్ర్య అఖండజ్యోతిని అక్షీణముగ జాజ్వల్యముగ మన సంతతికి మన సంతతి సంతతికి అనుస్రుతముగ అందజేసుచు గా। (ఆలిండియా రేడియో సౌజన్యంతో)

మధ్యప్రాచ్య, తూర్పు మధ్యధరా సముద్రప్రాంతాల రక్షణపథకం

లండన్, జనవరి 8: బ్రిటిష్ సాయుధ బలాల అధికారులు, ప్రధాని అట్లీతో కూడి దరు కామన్వెల్తు ప్రధాన మంత్రులు నిన్నటి రోజున, నేటి ఉదయం అనధికార రీత్యా జరిపిన సంభాషణల ఫలితంగా మధ్యప్రాచ్యము, తూర్పు మధ్యధరా ప్రాంతాల రక్షణకు ఒక పథకం తయారు అవుతున్నట్లు తెలుస్తున్నది

యూరపు, దూర ప్రాచ్యాలలో బ్రిటన్ బాధ్యతలు అధికంగా ఉన్నవి అందువల్ల యుద్ధం సంభవించే పరిస్థితిలో పైవదగా రించిన ప్రాంతాల రక్షణ బాధ్యతను, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు దళాలే ఎక్కువగా వహించ గలవు

ఈజిప్టు, సూయజ్ కాలువ ప్రాంతము, గ్రీసు, టర్కీల రక్షణ బాధ్యతను వహించడానికి దక్షిణాఫ్రికా, ఇదివరకే అంగీకరించినదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిరీత్యా ఈజిప్టు సూయజ్ కాలువ ప్రాంతాలలో బ్రిటిష్ సయిన్యాలు ఉండడానికి మాత్రమే ఫిర్యాదు ఉన్నది. అందువల్ల బాట స్థానంలో దక్షిణాఫ్రికా సయిన్యాలు ఉండే అవకాశం లేదు కాని, యుద్ధం వచ్చినట్లయితే ఈజిప్టులో కామన్వెల్తు సయిన్యాలను కూడా ఉపయోగించడం జరుగుతుంది.

దక్షిణాఫ్రికా మంత్రి డాక్టర్ డాంగేస్, ఆయన సయిన్య సలహా దారులు బ్రిటిష్ సాయుధ బలాల అధికారులతో జరిపిన సంభాషణలలో, మధ్యప్రాచ్యానికి, తూర్పు మధ్యధరా ప్రాంతానికి కామన్వెల్తు సయిన్యాలు పంపడానికి సంబంధించినవికాలన్నిటి పైనా చర్చలు జరిగినవి ఈ సంభాషణలలో కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు, దక్షిణ రొడీషియాల ప్రధాన మంత్రులు, అట్లీకూడా పాల్గొనారు.

ఇండియా, సింహళము, పాకిస్తానులు మాత్రం ఈ సంభాషణలలో పాల్గొనలేదు రక్షణ విషయంలో 1947 లో బ్రిటన్, సింహళాలకు ఒక ఒడంబడిక జరిగినది. అంతే కాక, ఈ ఒడంబడిక నమలు పరచడం గురించి, కామన్వెల్తు సమావేశ ప్రారంభానికి సరిగా ముందు సింహళ ప్రధాని సేనానాయకే బ్రిటిష్ ప్రభుత్వాలమధ్య సంభాషణలు జరిగినవి.

బాగాంతం పల్లె పట్టున గడిపి, భారతి ప్రధాని పండిత నెహ్రూ నేటి ఉదయం లండన్‌కు తిరిగి వచ్చెను కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ నేడు పండిత నెహ్రూతో అల్పాహారవిందు చేసెను.

మార్కాపురం తాలూకాకు అదనపు సాయుధపోలీసుబలం

కమ్యూనిస్టు దౌర్జన్య నిర్మూలనకు ప్రభుత్వ కృషి: కంభం, గిద్దలూరు, మార్కాపురంగ్రామాలనుకల్లోలిత ప్రాంతాలుగాప్రకటించనున్న సూచన

మార్కాపురం, జనవరి 6: మార్కాపురం తాలూకా గ్రామములలో కమ్యూనిస్టు దౌర్జన్యచర్యలను నిర్మూలించుటకుగాను, ప్రస్తుతమున్నట్టి 217 మంది స్పెషల్ సాయుధపోలీసులతోను, మూడువందల మందికిపైగాగల రెండు స్పెషల్ సాయుధ పోలీసు పటాలములు వచ్చుచున్నవని, ఒక పటాలము రేపు సాయంకాలమునకు, మరియొక పటాలము రెండు రోజులలోను రాగలవని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ టి సంజీవిపిళ్లెగారు, 'ఆంధ్రపత్రిక' విలేఖరికి చెప్పిరి.

"అదనపు స్పెషల్ సాయుధ పోలీసుల రాకతో, మొత్తముదళము సంఖ్య సుమారు 500 పైగా అవుతుంది ఇది ఒక యుద్ధదళము మాదిరిగా ఉండును, తిగిన ఆయుధములు మందుగుండు సామాను, మోటారు వసతులు, మరతుపాకులు పైతము ఉంటే, ఈ దళము, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యములో చిన్న చిన్న పటాలములుగా యేర్పాటు చేయబడును ఇవి ఒకదాని కొకటి సమీపముగా ఉండి పగటిపూట సుమారు 10 మైళ్లవరకూ, అడవిలో గాలించును కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టు దుండగములను నిర్మూలితో అడచిన శ్రీ ఎ కె సంబియార్, మరియొక డిప్యూటి సూపరింటెండెంటు గారలు, యీ దళముపై ఆధిపత్యము వహించి కమ్యూనిస్టు దౌర్జన్యాల నిర్మూలనకు కృషి చేయుదురు" అని సంజీవిపిళ్లెగారు తెలిపిరి

స్పెషల్ డిప్యూటీ సూపరింటెండెంటుకు మార్కాపురమును కేంద్రముగ పెట్టి, మార్కాపురం, కంభం, గిద్దలూరు మున్నగు గ్రామాలను కల్లోలిత ప్రాంతములుగా ప్రకటించుట జరుగవచ్చునని గూడా ఇన్‌స్పెక్టర్ జనరలుగారు చెప్పిరి

ఇచ్చటనే మకాంచేసిఉన్న పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, టి సంజీవిపిళ్లే, నిన్న యిచటకు వచ్చి చార్జి పుచ్చుకొనిన మార్కాపురం స్పెషల్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ కె సంబియార్ గారలు తిరితర జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతో కలిసి, అటవీ ప్రాంతములలో నుండి, యీ నెల 1 వ తేదీనుండి, సాయుధ దుండగీండ్లు దాడిచేసిన వీరభద్రపురం, మొగళ్లపల్లి గ్రామాలలోను, మొన్నటి రాత్రి హఠాత్తుగా సాయుధ దుండగీళ్లు దాడికి గురియైన రాచకొండ, ఉమ్మడివరం గ్రామాలలోనూ రెండ్రోజులనుండియూ పర్యటించి, క్షిగతులను స్వయముగా తెలుసుకొని సాయంకాలమునకు తిరిగివచ్చిరి బల్లారి స్పెషల్ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తోనూ, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతోనూ, తీవ్రముగా ఆలోచనలు జరిపిరి

వీరభద్రాపురం, రాచకొండ గ్రామాదులపై దాడుల వివరాలు

వీరభద్రాపురం, రాచకొండ, ఇమ్మడివరం గ్రామాదులపై కమ్యూనిస్టు దాడులను ఖండించి, ఇన్‌స్పెక్టర్ జనరల్ మా విలేఖరికి ఇలా తెలియజేసిరి "కృష్ణాజిల్లాలోపలెగాక, మా ప్రాంతములలో, కొందరు భీతావహులై, కమ్యూనిస్టులకు లొంగి కొన్ని అవసరపదార్థములను సరఫరా చేయుచున్నారు అడవులలో నుండు చెంచు సుగాలీలను రెచ్చగొట్టి, దాడుల సందర్భములో వారిసహాయమును అర్థించుచున్నట్లున్నది వీరభద్రాపురం దాడిలో, సుమారు రి గురు మాత్రమే తుపాకులు కలవారుగా వున్నట్లున్నూ మిగతావారందరూ లాటీలు, కర్రలు, కలిగి ఉన్నట్లు తెలియవచ్చినది దాడులలో ఎక్కువగా తీసుకొని పోయినది బట్టలు అగుటవల్ల అడవి ప్రజల సుగాలీలను చెంచులను పెప్పించుటకే వీటిని దోచుకొని పెళినటు చెప్పవచ్చు గ్రామ ప్రజలలో కొందరి సహాయము తప్పక ఉండితీగవ లేకున్న మొగుళ్ళపల్లిలో చేతూరి సూరియ్య యింటి నుండి యినపపెట్టెను దాడి జరుగుటకు పూర్వము ఆ సాయంకాలమే, ఒక గొల్ల వాని యింటికి తీసుకొని పోయినది వారికి తెలిసి ఉండెడిది కాదు

వీరభద్రాపురము, మొగుళ్ళపల్లి గ్రామాలలోనూ, ఉమ్మడివరం గ్రామములోనూ, దాడులు జరిగినవి సగదురూపేణా విశేష నష్టము లేదు ధాన్యము బట్టలు, వెయిడబ్బాలు గాకుండా దోచుకొని కొన్ని యిళ్లు తగులబెట్టిరి ఈ దాడులలో యిద్దరు గాయపడిరి "ఇకమీద ప్రజలు లీతి చెందిపారిపోనవసరము ఉండదు ఇదివరకు వలెగాక, చురుకుగా పనిచేసి యీ అలజడిని త్వరలోనే అణచి వేసెదము" దాడులు జరిగిన యిండ్లలో ఎక్కువ వైశ్యులవనని, కొందరు ప్రముఖులు తమ గ్రామములో గ్రామరక్షణ సంఘములు యేర్పాటు చేసెదమని చెప్పినట్లు గూడా ఇన్‌స్పెక్టర్ జనరల్ గారు చెప్పిరి

ఇన్‌స్పెక్టర్ జనరల్ గారు, డి ఐ జి తో కలిసి, అత్మకూరు అటవీ ప్రాంతమును స్వయముగా పరిశీలించుటకు లేపు ఉదయం వెళ్లెదరు.

మదరాసు, జనవరి 9 ఒరిస్సా ప్రభుత్వ విద్యామంత్రి శ్రీ లింగరాజ్ మిశ్రా కేంద్ర విద్యా సలహా సంఘ సమావేశములకు త్రివేంద్రము వెళ్లుచూ మదరాసు వచ్చిరి.

రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానంపై ఫిర్యాదు

మహాశబ్దెగారి నిర్ణయంపై అప్పీలు

చెన్నపట్నం, జనవరి 9 రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానం ఎన్నికల తీగాదాల దరఖాస్తు పేసి ఎన్నో మాసాలు అవుతూన్నా విలంబనా విధానాన్ని అవలంబిస్తోందనీ, దాన్ని నివారించవలెనని అఖిల భారత కాంగ్రెసుకు ఆంధ్రకాంగ్రెసువాదులు కొందరు ఫిర్యాదు చేసిరి జిల్లా న్యాయస్థానాల తీర్పులు రాష్ట్ర న్యాయస్థానం ఖరారు చేసేగాని చెల్లవని మహాశబ్దెగారిచ్చిన తీర్పు తిప్పనియు, ముందు జిల్లా న్యాయస్థాన తీర్పును మన్నించవలెననియు, మహాశబ్దెగారిచ్చిన తీర్పు వల్ల గల్పించారే రాష్ట్ర ఎన్నికల న్యాయస్థానానికి పోవలసిన విచిత్రపరిస్థితి ఏర్పడుచున్నదనియు కొందరు కాంగ్రెసువాదులు పర్యవేక్షకారి పాటిల్ గారికి, కాంగ్రెసు అన్యతులకు అప్పీలు చేసిరి

గుంటూరుజిల్లా మెట్టతాలూకాల్లో తీవ్ర క్షామ పరిస్థితి

వర్షాభావంవల్ల పైరులసర్వనాశనం. పూర్తిశిస్తు రెమిషన్ ఇవ్వాలని బ్రహ్మానందరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, జనవరి 9 వర్షాభావంవల్ల పంటలుపోయి, వినుకొండ, పల్నాడు, నరసరావుపేట, సత్తెనపల్లి మొదలగు మెట్ట తాలూకాలలో ఆహారపరిస్థితి దుర్భరంగా ఉన్నదని, మద్రాసు శాసనసభ్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించారు

"ముఖ్యపంటలైన జొన్న, వరిగ, సజ్జపంటలు పండలేదు ఎక్కడైనా ఏ కొద్దిగానైనా పండినా, ప్రజలకు రెండు నెలలకు మించి సరిపోవు వ్యాపారపంటలైన మిర్చి, పొగాకు, వేరుశెనగ పంటలుగూడా అంతంతమాత్రముగానే ఉన్నవి మిరపపంట పూర్తిగా పోయినది పొగాకు పాడవుతూ ఉన్నది వేరుశెనగ మూడోవంతుగూడా పండలేదు జిల్లాకలెక్టరుతోనూ, మా తో మా కలసి రెవెన్యూమంత్రి యీ ప్రాంతమును పర్యటించినందుకు సంతోషిస్తున్నాను పరిస్థితిని పూర్తిగా గ్రహించి, రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి తగిన శిఫార్సు చేసెదరని ఆశిస్తున్నాను

"భూమిశిస్తును పూర్తిగా రిమిషన్ ఇవ్వలెనని, ఆహారోత్పత్తికి ఉపకరించే మైనర్ ఇరిగేషన్ పనులను సాగించుటకు వెంటనే పూనుకోవలెనని నేను ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను చెఱువులలో పూడికను తీయించి లోతుగా తవ్వించుటకు, రోడ్లు వేయించుటకు వెంటనే పూనుకోవలెను. నరసరావుపేట తాలూకాలో పల్లవాగు, ఓగ్లేరు, పల్నాడు తాలూకాలో పిల్లేరు, వాగులేరు, వినుకొండ తాలూకాలో కొంకేరు మొదలైన ఇరిగేషన్ స్కీములు పరిశీలించడం, అంచనా వేయడం జరిగింది వీటి పని ప్రారంభించడమే తరువాయి రోడ్లవిషయంలోగూడా అంచనాలు అవి వేయబడినవి రెండు నెలల తరువాత మిగతా ప్రాంతాలనుంచి తిండిగింజలను తెప్పించాలి నెమ్మదిమీద సరసమైన ధరలకు విక్రయించేదు కొరకాలను యేర్పాటుచేయాలి తిండిగింజలపై రేషన్ తొలగించుటలో గుంటూరు జిల్లాను, కృష్ణా పడమటి, తూర్పుగోదావరులతో కలిపారు. కాని దూరాలనున్న తూర్పుగోదావరికి బదులు పక్కనున్న కర్నూలును గుంటూరులో కలిపినట్లయితే ఆహారపరిస్థితి తీవ్రతి, కొంత తగ్గగలదు" అని రెడ్డిగారు తెలు ప్రకటనలో తెలియజేసిరి

తిరుత్తని తాలూకాలో పైరు నష్టము

రెవెన్యూ మంత్రి పరిశీలన

తిరుతని, జనవరి 8 రెవిన్యూశాఖమంత్రి హెచ్ సీతారామరెడ్డిగారు, జక్కురామరెడ్డి (ఎం ఎల్ ఏ,) గారితో కలసి చిత్తూరు జిల్లాలో క్షామపీడిత ప్రాంతములను పరిశీలించుదుద్దేశముతో నిన్న వచ్చిరి

కనకమ్మ సత్రమువద్దకు వచ్చిన మంత్రిగారిని జిల్లాబోర్డు అధ్యక్షుడు పి చెంగల్రాయ నాయుడు, జిల్లా కలెక్టరు సి రామచంద్రన్, పోలీసు అధికారి ఆళ్వారునాయుడు, చంద్రగిరి సబ్‌కలెక్టర్ శివసుబ్రహ్మణ్యంగార్లు, తదితర అధికారులు కలుసుకొని స్వాగతమిచ్చిరి. కనకమ్మ సత్రం, తిరువాలంగాడు, బన్వాడ, వేలంచేరి, కిత్రంజరు పురం, నెమ్మలి, తదితర గ్రామములలో ఆయా గ్రామప్రజలు ఎండిపోయిన పైరులను మంత్రిగారికి చూపించి, తమ ఇక్కట్టులను విన్నవించిరి

తిరుత్తని రహదారి బంగళాలో విడిసియున్న మంత్రిగారిని పి గోపాలరెడ్డి, బలరామరెడ్డి, పి రామనాథరెడ్డి, కె చెంచురెడ్డి, ఆర్ నాథమునిరెడ్డి, ఎం దొరకణ్ణు, ఎం సుబ్రహ్మణ్యరాజు, పి చిన్నస్వామిగార్లుకలుసుకొని స్థానికరైతుల కష్టనష్టాలను వివరించి, ప్రాజెక్టు నిర్మాణములను వెంటనే ఆరంభించ వలెనని కోరిరి వారు సూచించిన అంశములపై తగు చర్యలు తీసుకొన గలమని మంత్రిగారు చెప్పిరి జిల్లా కలెక్టరు, చంద్రగిరి సబ్ కలెక్టరుగార్లతో సంప్రదించి తిరుత్తని, పుత్తూరు, కాళహస్తి తాలూకాలు క్షామపీడిత ప్రాంతములని మంత్రిగారు నిశ్చయించుకొనిరి

గత పత్రికలు క్షామనివారణ కార్యక్రమమును నడిపించి ఇక్కడ వేసుబడిన తిరుత్తని, చివ్వాడ, కాళహస్తి రోడ్డును మంత్రిగారు ప్రారంభించిరి ఆసందర్భములో జరిగిన సభలో జిల్లాబోర్డు అధ్యక్షుడు పి చెంగల్రాయ నాయుడుగారు దివగురు పొగడు వలన వరుసగా 3 సం॥ నుంచీ ఇచ్చట జనులకురియ లేదని, ప్రజలు ఆర్థికంగా నష్టపడ్డారని మంత్రిగారికి విన్నవించిరి మంత్రిగారు తమ ప్రసంగములో విధివైపరీత్యమువలన మనదేశము ఆహారపదార్థములకై విదేశములపై ఆధారపడవలసి వచ్చినదనిరి ఇందుకై జరుగుచున్న 180 కోట్ల రూపాయల వ్యయము నిరికట్టవలసిన బాధ్యత రైతులపై కలదనిరి

నీటిసదుపాయములు విషయమై ప్రభుత్వము సాధ్యమైనంతవరకు ఏర్పరుచుచున్నదని హామీ నిచ్చిరి తమ పర్యటనములో వారు కనకమ్మసత్రములోని, నటరాజస్వామి ఆలయమును, తిరుత్తనిలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయమును దర్శించిరి (స్వ వి)

ఆదోనిలో ఆహారధాన్యముల కొరత

ఆదోని, జనవరి 8 ఇచ్చట రేషను దుకాణములందు బియ్యము తప్ప ఇతర ధాన్యములు ఏవియును లేవు బియ్యము, బియ్యము మిశ్రధాన్యములు, మిశ్రధాన్యములు, తరగతులవారిగా రేషను కార్డుల వారికి 6, 8 1 ఔన్సులు బియ్యము మాత్రమే దొరకుచున్నందున ప్రజలు చాల ఇబ్బందులు పడుచున్నారు పలెలనుండి ఆహార ధాన్యములు సేకరించని కారణమునను పశాలమున యితర ధాన్యములు దిగుమతి కాని కారణమున యీ విషమ పరిస్థితి ఏర్పడినది ఈ విషయమై జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి జి తిమ్మయ్యగారు ప్రభుత్వమునకు విన్నవించుకొన్నారు. (స్వ వి)

నేపాల్ సంస్కరణలు

1 వ పేజి తరువాయి

నేపాల్ ప్రధాని ప్రకటన భారతప్రభుత్వం ఇచ్చిన సలహాను చాలా వరకు అనుసరించినట్లే కన్పిస్తున్నదని అంటున్నారు అదీకాక నేపాల్ ప్రధాని తన ప్రకటనలో దేశంలో రాజకీయపక్షాలను ఏర్పాటు చేయడం విషయంలో ఎటువంటి అడ్డంకులు కల్పించబడవని, అయితే, పక్షాలు నేపాలీలు ఏర్పాటుచేసి వి హింసావాదాన్ని త్యజించినవి అయివుండాలని స్పష్టంచేశారు దేశాంతరంలో వున్న నేపాలీ రాజకీయ పక్షాలను, హింసను త్యజించిన రాజకీయ పార్టీలను ఆయన నేపాల్‌కు రావలసిందిగా ఆహ్వానించారు

రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయడం కోసం దేశంలో వయోజన ఓటింగుపద్ధతి పనుపరించి ఎన్నికలు జరుగగలదని, అందుకనిమిత్తం ఇప్పుడు జనాభాలెక్కలను తయారుచేస్తున్నామని ఆయన ఈప్రకటనలో వెల్లడి చేశారు మరి ఈరాజ్యాంగపరిషత్తు సమావేశమై, కొత్తరాజ్యాంగాన్ని తయారుచేసేదాకా ప్రస్తుతం అమలులోవున్న రాజ్యాంగం ప్రకారమే పరిపాలనావ్యవహారం నడుస్తుందన్నారు ప్రస్తుతం వచ్చిన మార్పుకు అనుసంధానంగా లేని సంగతులు అందులో ఏమన్నావుంటే, వాటిని తొలగించడం జరుగుతుందన్నారు

త్రిభువనవీరసింహమహారాజుకు తిరిగి సింహాసనాన్ని ఎంగుకు అప్పించవలసి వచ్చినది వివరిస్తూ, కుట్టమనురాజును ఇరుగు పొరుగు రాజ్యాలేవీ గుర్తించకపోవడం, విప్లవకారులు ఆయన పేరుమీదుగా అల్లరులు కొనసాగించడం, భారతప్రభుత్వం స్నేహపూర్వకంగా ఇచ్చిన సలహా పాటించడం నేపాల్ ప్రధాని కారణాలుగా చెప్పారు అదీకాక నేపాల్ పార్లమెంటు ఆయనను తిరిగి రాజుగా ప్రతిష్ఠించడానికి నిర్ణయించిన సంగతినికూడా ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు

తన ప్రకటనను ఒక ముగింపుకు తెస్తూ ఆయన ప్రభుత్వేతరులు వుండి పోరాడి సైన్యాలను, ఉద్యోగులను అభినందించారు ఎంతో సౌహార్దాన్ని మనస్సులో పెట్టుకు చేసిన ఈ ప్రకటనను ప్రజలు అంతే సౌహార్దంతో స్వీకరించగలరని, ఈ విషయంలో ప్రభుత్వంతో సహకరించి దేశంయొక్క పురోభివృద్ధికి మార్గాలు దిద్దినవారు కాగలరని ఆయన ఆశించారు.

ట్రూమన్ సందేశం

1-వ పేజీతరువాయి

దపు దేశాలకు పయినిక సహాయం చేయుటం, (3) అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న వాంఛా నీ ఐక్యరాజ్య సమితినీ సమర్థించాలి రష్యాతో సమాధానపడటానికి సిద్ధపడాలే కాని సంతృప్తి పరచాలని చూడకూడదు

రష్యాతో సమాధాన పడటానికి మనం యెప్పుడూ సిద్ధమే అయితే ధర్మంతోపాటుగా బలంకూడ ఉండటం అవసరమని రష్యా స్పష్టపరిచినది మనం తిగిన బలం సంపాదిస్తే, రష్యా తన ప్రపంచాక్రమణ పథకాలకు స్వస్తి చెప్పగలదు శాంతికి అదొక్కటేమార్గం

ఆయుధ సన్నాహాలు

అమెరికా రక్షణకు ఆర్థికంగానూ, నైతికంగానూ, సయినికంగానూ యూరప్ రక్షణ అతి ముఖ్యం దానికోసం యూరప్ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన జనరల్ ఐసెన్‌హోవర్‌ని ఎన్నిమయూరప్ సేవానిగా నియమించటంజరిగింది ఐతేఅట్లాంటిక్ ఒప్పందపు దేశాలు ఒకటికూడా సోవియట్ ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి తిగినదర్యలు తీసుకొనటంలేదు అంతమాత్రంచేత వారికిఆత్మరక్షణోద్దేశ్యం లేదనిచెప్పటం సరికాదు

అమెరికా రక్షణావసరాలకు కావలసిన సన్నాహాలు చేసినిమిత్తం, ఆయుధోత్పత్తికి కావలసిన చర్యలను ప్రతిపాదించినప్పుడు కాంగ్రెసు వాటిని వెంటనే సానుకూలపరచాలి యింగుకోసం ఉత్పత్తి పెంచటం, పన్నులను పెంచటం, జీతాలనూ, ధరలనూ స్థిరపరచటం మొదలైనచర్యలు అవసరమవుతవి

ఆయుధోత్పత్తి

ఆయుధోత్పత్తికి తగినచర్యలన్నిటినీ అమెరికా తీసుకుంటున్నది అవసరమయితే, సంపూర్ణయుద్ధసన్నాహాలుతీసుకు సేందుకుకూడా సిద్ధపడుతున్నది ప్రస్తుతం తలపెట్టినఆయుధోత్పత్తి, రక్షణసన్నాహాల వివరాలుఇవి -

1 రంగంలో 85 లక్షల సాయుధబలాన్ని నిలపటానికి వీలుగా త్వరితత్వరగా సాయుధబలాలు పెంచబడుతున్నవి

2 ఏడాదికి 50 వేల యుద్ధవిమానాలను తయారుచేయటానికి సన్నాహాలు జరుగుతున్నవి

3 ఏడాదికి 35 వేల టాంకులను తయారు చేయటానికి సన్నాహాలు జరుగుతున్నవి"

నెహ్రూ ప్రసంగం

1-వ పేజీ తరువాయి

రక సంబంధాలు కలిగిఉన్నాము అంగుళ్ల ప్రపంచంలో రాజకీయంగా సంభవించే పరిణామాలకు మనం కూడా బాధ్యతవహించక తప్పదు

"మనకు పశ్చిమదేశాలతోనే కాక, ప్రాచ్యంలో కొత్తగా స్వతంత్రమైన దేశాలతో కూడా సంబంధాలు ఉన్నవి. మనం కొన్ని దేశాలతో ఎక్కువస్నేహ సంబంధం కలిగి ఉండవచ్చును అయినామనం అన్ని దేశాలపట్ల స్నేహభావంతోనే ఉన్నాము.

"ఈ కారణంచేతనే మనబాధ్యతలు కూడా గురుతరమైనవి నేను లండనకుపచ్చి శాంతిరక్షణకు జరా యావచ్ఛక్తితో కృషి చేస్తూ వుండడానికి కూడా ఇదే కారణం

"ప్రపంచంలో మనకుఇష్టంలేని సంఘటనలు ఎన్నో జరుగుచున్నవి భారతదేశంలో కూడా ఇదేవిధంగా జరుగుచున్నది కాని, ఏ ఒక్కమనిషివల్ల సాధ్యంకాదని తెలిసి ఎప్పటికీ, మనదేశంలో పరిస్థితులను చక్కబరచడానికి మనంప్రయత్నించుచున్నాము

"నేను నియంతనైనప్పటికీ ఆకస్మికంగా భారతస్వరూపాన్ని, మార్చలేను పైగా నేను ఏ విషయంలోను నియంతను కూడా కాదు

"ప్రజలతమ యావచ్ఛక్తి సంబంధలతో తమసమస్యలు పరిష్కరించుకొనడానికి కృషిచేయడంలేదేమో అనినాకు అప్పుడప్పుడు అనిపిస్తూ వుంటుంది స్వాతంత్ర్యసమరము గిసినతరువాతి ఇతరులు తమపనులు చేసిపెట్టాలనే భావం ప్రజలలో కలిగి ఉండవచ్చును ప్రభుత్వంకాని, కాముస్వల్పకాని తమ పనులు నెరవేర్చాలని ప్రజలు తలచడం వారికి క్షేమంకాదు

"బ్రిటన్‌లోను, ఇతర దేశాలలోనుఉన్న ఆసియా వాసులు తమదేశాల నిర్మాణ కార్యక్రమాలలో ప్రధాన పాత్ర వహించవలసి ఉన్నది. ప్రస్తుతం వృద్ధులు నిర్వహిస్తున్న బాధ్యతలను వహించవలసిన సమయం వచ్చినప్పుడు వారి శీలము నిజాయితీలపై వారి దేశ సౌభాగ్యము ఆధారపడి ఉంటుంది"

మదరాసు, జనవరి 9 చేనేత నూలు అద్దకము సంఘమువారు జనవరి 2 తేదీన సమావేశమై యోగి శ్రీ అరవిందఘోష్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేలు మరణమునకు సంతాపము తెలుపుచు తీర్మానములు చేసిరి

"కృత్రిమబియ్యం తయారు చేస్తే మంచిది"

కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి తిరుమలరావుగారి సూచన

కరీంనగర్, జనవరి 8 కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి యం తిరుమలరావుగారును, కేంద్రప్రభుత్వ వార్తాసౌకర్యశాఖా సహాయమంత్రి కిర్షిన్ లాలుగారును కర్నూలుకు విచ్చేసిరి వెలబారు వాణిజ్యమండలి వారొక అల్పాహారవిందును, అంబాలాకాంట్ కరణాకర మీనవుగారు (ఇండియా పార్లమెంటు సభ్యుడు) మరొక విందును కేంద్ర సహాయమంత్రు లిద్దరికిని ఒసంగిరి. సాయంకాలము మంచిరాలు మైదానములో పట్టణకాంగ్రెసు కమిటీ యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో ఆయిద్దరు సహాయమంత్రులను ఉపన్యసించిరి. మొదటికంటే తిరుమలరావుగారు ఉపన్యసించుచు ఇటు చెప్పిరి ఇంకా కొంతకాలమువరకు ధాన్యసేకరణయున్నూ ప్రజలకు ఆహార ధాన్యములను సప్లయి చేయుటయున్నూ, విడికాలుండి ధాన్యములను దిగుమతి చేయుటయున్నూ, గవర్నమెంటువారే జరుపుచుండవలెను ఈ వ్యాపార వ్యవహారమును ప్రయివేటు ఆసామి కుగాని వర్తకులకుగాని ఒప్పజెప్పుటకు సాధ్యము కాదు మలబారు జిల్లా ధాన్యం విషయములో తగు జిల్లాగా ఉన్నది ఈ జిల్లాలోని 45 లక్షల జనుల భుక్తికి ధాన్యమును సప్లయిచేయుట గవర్నమెంటు విధియై యున్నది

కర్రపెండెలు నండిగాని ఇతర దుంపల నుండిగాని కృత్రిమ బియ్యమును తయారు చేయుటకు ఉత్సాహభరిత వికముగల ఏవ్యాపారస్థుడైనను పూనుకొనిన యెడల మలబారు తిరువాన్కూరు, కొచ్చిను ప్రాంతముల ఆహారసమస్య కొంతవరకు పరిష్కారము కాగలదు వ్యవసాయ భూములలో ఆహార ధాన్యముల పంటను పండించుట తగ్గించి యితర వ్యాపారపు సరకులను పండించుట విషయములో కొన్ని సందర్భ పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఏ భూములలో ఏ పంటలను పండించవలెనో గవర్నమెంటువారే నిర్ణయించి వ్యవసాయమునుకూడా కంట్రోలు చేయవలసివచ్చును

భారతదేశమునుండి విదేశీయ ప్రభుత్వాధికారమును తరిమివేయగల్గిన పత్తువ కలిగిన కాంగ్రెసుసంస్థ యీ దేశములో ప్రజాప్రభుత్వమును స్థిరముగా నెలకొల్పుటకుతగిన చేవను ఇంకను తనలో కల్గియున్నది కనుక రాబోవు ఎన్నికలయందు కాంగ్రెసు పక్షమునే ఎన్నుకొని కాంగ్రెసును మరింత బలపరచవలసిన బాధ్యత మీపైనున్నది

'గీతగోవిందం'పై ప్రసంగాలు

గీత గోవిందము నెడు అష్టపదులను గురించి తత్వార్థముతో శ్రీ శ్రీ, శ్రీ జగోపాలరావు (బి. ఏ) గారు 224 గోవిందప్పనాయక నివేదిలోని కలవలకన్న శ్రేష్ఠి గారిగృహమున జనవరి 8 మొదలు 16 వ తేదీవరకూ ప్రతి దినము సాయంత్రం 6 గంటలనుండి 7-30 గంటలవరకు ఉపన్యసించెదరు.

కావలెను

కాకినాడలో ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటుకు నెలకు రు 100-8 140-10-170 ఇ బి 10-800 జీతం స్కేలుమీద తాత్కాలికంగా ఒక మెడికల్ ఆఫీసరు ఉద్యోగమునకు అర్హతగల అభ్యర్థులు 15-1-1951 తేదీ ఉదయము 11 గంటలకు యోగ్యతా పత్రములు, పుట్టిన తేది సర్టిఫికెట్లతో గాని వాటి కాపీలతో గాని కాకినాడలో ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటువద్ద దిగువ సంతకందారుని సందర్శింపవచ్చును (మెడికల్ గ్రాడ్యుయేట్లకు నెలకు రు 150/-లు ప్రారంభ వేతన మివ్వబడును) ఈ ఉద్యోగము 1952 జూన్ వరకు పొడిగించవచ్చును సదరు ఉద్యోగము గురించిన వయస్సు అర్హతలు దిగువ విధముగా నుండవలెను.

వయస్సు 45 యేండ్ల లోపు

అర్హత మెడికల్‌లో డిగ్రీ గాని డిప్లమా గాని

నోటు సెంటరులో వైద్య పు పనికి థింకంలేనుండ, మెడికల్ ఆఫీసరు ప్రయివేటుగా ప్రాక్టీసు జరుపుకొనుటకు అభ్యంతరము లేదు

సందర్శనమునకు రానపోను ప్రయాణము నకు అలవెన్సు యివ్వబడదు

రీజియనల్ డైరెక్టరు,
రీసిటిల్ మెంటు అండ్ ఎంప్లాయిమెంటు,
మదరాసు

గుంటూరు హిందూ కాలేజి హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం, గుంటూరు (రిజిస్టర్డు)

పూర్వ విద్యార్థి సమావేశము 27-1-51 తేదిన జరుపబడును.

పాట్రన్స్ రు 100/- జోనర్సు 10/- 2/- సభ్యులు 2/-

మెంబర్లుగా చేరి సమావేశమును జయప్రదముగా సాగింప కోరుచున్నాము.

(సం) యామర్తి విశ్వనాథం,
B Sc, B Ed, కార్యదర్శి

సింధియా

మదరాసు — రంగూను రెగ్యులర్ సర్వీసు

ఎస్. ఎస్. "ఇంగ్లిస్టాన్"

పైన తెల్పిన స్టీమరు ప్రయాణీకులతోను సరకులతోను

16-1-51 తేదీ

మద్రాసునుంచి రంగూనుకు బయలుదేరు నున్నది ఇందు 1 2 డెక్ తరగతులలో కావలసినంత స్థలమున్నది ప్రయాణముచేయదలచి కావలసిన పాస్‌పోర్టుకలిగియున్నవారు బుక్కింగుకు. ఇతరవివరములకు దిగువతెల్పినవారికి వ్రాయగోరెదము లేదా వారిని చూడగోరెదము ఏవాక్యు బదెంటిటి నర్టిఫికేట్లు కలిగియున్నవారు ఈ స్టీమరులో ప్రయాణంచేయవచ్చును

— కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కో.,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు 1.

టెలిగ్రాం అడ్రసు: "JALANATH", మద్రాసు టెలిఫోన్ నం 4973

డెక్ పాసెంజరు బ్రోకర్లు ఓ. యస్. సాతిక్ తంబి మారికర్ అండ్ కో., 25, ఎర్రబాలు చెటి వీధి, జి టి మద్రాసు ఫోన్ 4728

ఆంధ్ర, దత్తమండలములు నైజాములలో అంతటను ఇవుడు జయప్రదంగా ప్రదర్శింపబడుచున్నది.





టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

ఇందుమూలమున తెలియజేయునది

యేమనగా, 1951-52 సం॥ కెల్లూరు హైవేసు రోడ్లు మెయింటెనెన్సు పనులకు గాను నెల్లూరు హైవేసు డివిజనల్ యింజనీయరు వారిచేత తే 25-1-1951 ది సాయంత్రము 5 ఘం వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును.

2 టెండరు ఫారములు తే 16-1-51 నుండి తే 25-1-51 ది సాయంత్రము 5 ఘం వరకు ఒక్కొక్క ఫారము ఖరీదు రు 2-0-6లు చొప్పున చెల్లించి డివిజనల్ ఆఫీసు పని చేయు కాలములో పదవ ఆఫీసు మేనేజరు వద్ద నుండి పొందవచ్చును సదరు టెండరు ఫారము ఖరీదు కాపీకు యివ్వబడదు.

3 పనులకుగాను చెల్లించవలసిన డిపాజిటు మొత్తము, టెండరు నోటీసు వివరములు డివిజనల్ యింజనీయరు వారి ఆఫీసులోను, లేక నెల్లూరు, గూడూరు, కావలి, కందుకూరు హైవేసు అసిస్టెంటు ఇంజనీయరువారి ఆఫీసులోగల టెండరునోటీసులో చూడవచ్చును

పి. రాధాకృష్ణయ్యనాయుడు,
డివిజనల్ ఇంజనీయరు, హైవేసు, నెల్లూరు.

వెయ్యిరూపాయిలు పొందండి

సులభాయాసముగా అర్జించవలెనే మీరు రూపాయిలు పొందగలుగుటకు నేడే ఈ విలాసానికి వ్రాయండి Calico Silk Co. Post Box 106, Calcutta 1

పై చెప్పబడిన వ్యాధి యెన్నిసంవత్సరములు నుండియున్నను యెంత పోగు వున్నను నేనిండి యున్నను ఏ వయస్సులోనున్నను గ్యారంటీగా బాగుచేయబడును

పి. సుబ్రహ్మణ్యం,
పరిణామశూలంలకు స్పెషలిస్టు,
177 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డ్)
గోపాలపురం, (తణుకు) తణుకు తూర్పుగోదావరిజిల్లా.

'దేశరక్షణకు దృఢగాత్రులు అవసరం'

ఆర్. బి. రామకృష్ణరాజుగారి అభిభాషణ

విజయవాడ, జనవరి 8 ఇచ్చట నిన్న జరిగిన ఆంధ్ర అమెచ్యూర్ బెయిట్ లిఫ్టర్స్ ఎసోసియేషను వారి పన్నెండవ వార్షిక సమావేశము ఆర్. బి. రామకృష్ణ రాజుగారి అధ్యక్షతన జరిగినది

రామకృష్ణ రాజుగారు సంఘ సభ్యుల నుద్దేశించి చేసిన ప్రసంగములో ప్రతిపౌరుడు యోగాసనములు, వ్యాయామముల ద్వారా శారీరక దారుఢ్యమును పెంపొందించుకొని, భారత జాతిని బలోపేత మొనర్చ వలెనని ఉద్బోధించిరి వీర సంతతిని ప్రసాదించి జన్మభూమిని పరిరక్షించుటకు ప్రతి జనకుడు, ప్రతి పౌరుడు పాటుపడవలెనని రి

విద్యాలయములలో వ్యాయామ విద్యాభివృద్ధికి తాను చేయ గలిగిన కృషిని చేయగలనని రామకృష్ణరాజుగారు చెప్పిరి కలకత్తాలో జరుగనున్న పోటీలలో పాల్గొనుచున్న ఆంధ్ర యువకుల విజయమును ఆకాంక్షించిరి. (పి టి ఐ)

పౌరసేన ప్రాముఖ్యము

జి. బి. పంత్ గురుదయాళ సింగ్ గారల ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 6 దేశమును మనము బాగుగా రక్షించుకొనవలసినయెడల సర్వదా మనము సిద్ధముగా నుండవలెను ఇందుకే పౌరసేన యేర్పడినది అని భారత పౌరసేన డైరెక్టరు బ్రిగేడియర్ గురు దయాళ సింగ్ గారు పౌరసేన వార ప్రారంభ సమయమున రేడియో ఉపన్యాసము గావించుచు చెప్పిరి 1949 నంబరులో ఈ సేన స్థాపితమైనది మొదలు జరిగిన అభివృద్ధిని ఆయన వివరించెను ఈ పౌరసేన రెండవ రక్షణ శ్రేణిగా నుండును. అవాంతర సమయములలో ఈ పటాలములు సైనిక పటాలములకు తోడుగా నుండును. ఇదిగాక ఆంతరంగిక భద్రతకు కూడా పని పైనికులకు లేకుండా వీరు చేసెదరు భారతదేశ తీర రక్షణ ఆగా నుండెదరు, అని బ్రిగేడియర్ గురు దయాళ సింగ్ గారు చెప్పిరి

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పండిత గోవిందవల్లభ పంతుగారు లక్నో నుండి రేడియో ఉపన్యాసము గావించుచు భారత దేశము శాంతిని కాంక్షించుచున్న దనిరి బలప్రయోగముతో శాంతిని రక్షించుటకు గూడ బలీయమును, సర్వ అస్త్రశస్త్ర సన్నద్ధమును నగు సైన్యముండ వలెననిరి అమెరికా, బ్రిటోపా దేశముల బలి మన దేశము సంపన్నము కాకపోవుటచేత మనకు పౌర సేనయున్న యెడల సైనికులపై చేయవలసిన ఖర్చు ప్రస్తుతం తప్పునని, జాతీయ నిర్మాణ కార్యకలాపములకు మనము హెచ్చుగా ద్రవ్యము వ్యయపరుప వచ్చునని చెప్పిరి పౌరులు బహు సంఖ్యాకులుగా పౌరసేనలో చేరవలెనని ఉద్బోధించిరి.

గాంధీ స్మారకనిధి సంచాలకుడు మధురదాస్ భాయిగారి పర్యటన కార్యక్రమం

గాంధీస్మారకనిధికి ఆంధ్రపాంత సంచాలకుడు మధురదాస్ భాయిగారు ఈ 9 నుంచి 12 వరకు నెల్లూరు, 13, 14 లలో కాకినాడ, 15 న రాజమండ్రి, 16 న కొవ్వూరు, 17 న నిడదవోలు, 18, 19 లలో కొమరవోలు, 20, 21 లలో మంగళగిరి, 22 న తిరువూరు, 23న విజయవాడ, 24 న గుంటూరు, 26న బాపట్ల, 27 న నరసరావుపేట, 28 న చెంగుచూరు పట్టణాలలో పర్యటింప నున్నారు.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ భీమాకంపెనీ

డైరెక్టర్ల ఎన్నిక

మద్రాసు, జనవరి 8: సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, సర్వసభ్య సమావేశం, శ్రీరాం ఆదివారంనాడు మద్రాసు ఆఫీసులో జరిగెను. తమిళనాడు, మలబార్, ఆంధ్రజిల్లాలనుంచి ఆయా సహకారసంస్థల తరపున సుమారు 150 మంది ప్రతినిధులు సమావేశమునకు హాజరైనారు రిజిస్ట్రార్స్ ఆడిట్ సర్టిఫికెట్సు మహాసభకు గాను ఆమోదించిన తరువాత, 1951-54 సంవత్సరములకు డైరెక్టర్లు ఎన్నుకోబడిరి తమిళనాడుకు ప్రత్యేకింపబడిన 9 స్థానములకు డైరెక్టర్లు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి ఉత్తరాదికి ప్రత్యేకింపబడిన 9 స్థానములకు పోటీ జరిగెను

ఆంధ్రజిల్లాలనుంచి సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీకి లూదిగువవారు డైరెక్టర్లుగా ఎన్నికైనారు- శ్రీ సాగిరాజు సత్యనారాయణరాజు (కాకినాడ సెంట్రల్ బ్యాంకు), శ్రీ ఇ. బి. వి రాఘవయ్య (విజయవాడ సహకారబ్యాంకు), శ్రీ జి గురువప్పనాయుడు (చిత్తూరు సహకార సెంట్రల్ బ్యాంకు), శ్రీ డి వి రాఘవరెడ్డి (నెల్లూరు మార్కెట్ సొసైటీ), శ్రీ చిక్కిన రమణయ్య (తాటిపాక మార్కెటింగ్ సొసైటీ) శ్రీ యస్ పాపయ్యచౌదరి (విజయవాడ క్రాప్ లోన్ అండ్ సేల్సు సొసైటీ), శ్రీ వి శేషారామయ్య (గుంటూరు), శ్రీ డి. వి సుబ్బరామయ్య (కొప్పాక సహకార సంఘం)

శ్రీ ఇ యస్ త్యాగరాజన్ (కుమారీ చేనేతవారి సంఘం చిత్తూరు).

రాజమండ్రి ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల

శ్రీ అత్యం నరసింహమూర్తిగారి నియామకం

రాజమహేంద్రవరం, జనవరి 8 ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాలలో శ్రీ అత్యం నరసింహమూర్తి యం ఎ (న్యూయార్కు) గారు, డీన్ అండ్ కరెస్పాండెంట్ గా నియమింప బడిరి శ్రీ నరసింహమూర్తిగారు, యీ నెల 2వ తేదీన తమ పదవిని స్వీకరించిన సందర్భములో, కళాశాల ప్రిన్సిపాల్, శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు ఉపాధ్యాయులను, విద్యార్థినులను సమావేశ పరచి, నరసింహమూర్తిగారిని పరిచయము చేసిరి. శ్రీ నరసింహమూర్తిగారి తోడ్పాటు వలన, కళాశాల ఇతోధిక పురోభివృద్ధిని గాంచగలదని, తాను ఆశించుచున్నట్లు శ్రీమతి కామాక్షమ్మగారు చెప్పిరి కమిటీ అధ్యక్షులైన శ్రీ సాల సుబ్బయ్య, శ్రీ బచ్చు సత్యానందంగారలు, యీ సమావేశమునకు వచ్చిరి. పిమ్మట శ్రీ నరసింహమూర్తిగారు, ప్రాచీన భారత నారీమణులు, బౌద్ధత్యాన్ని, వైదుష్యాన్ని, అమెరికాలో తాము గడించిన అనుభవాన్ని గురించి ప్రస్తావించిన పిమ్మట, ఉత్సాహముతో, పట్టుదలతో పవిత్ర ఆశయములను కలిగి యీ సంస్థను నడిపినచో, ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల, యావదాంధ్రమునకు స్త్రీల విశ్వవిద్యాలయముగా కూడా తయారు కాగల అవకాశమున్నదని, చెప్పిరి కమిటి సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు అందరు పూర్తిగా సహకరించినచో, శీఘ్రమందన లేకుండా కళాశాల అభివృద్ధికి తోడ్పడెదమనిరి, తరువాత శ్రీమతి అత్యం సత్యవతీ దేవిగారు మాట్లాడుచూ, శ్రీ మతి కామాక్షమ్మగారు యిదివరలో మా దంపతులను ఎన్ని పర్యాయములు అహ్వానించినను, యిప్పటికీ అవకాశము లభించినందుకు సంతోషిస్తున్నామని, కళాశాలాభివృద్ధికి పాటుపడ గలమనిరి సాలభాషాపణ్యయ్య బచ్చు సత్యానందం గారలు, నరసింహమూర్తిగారి గుణగణములను ప్రశంసించిరి వైస్ ప్రిన్సిపాల్ టి మల్లికార్జునరావుగారి ధన్యవాదములతో సభ ముగిసెను

పి ఆర్ కాలేజిలో ఆంధ్రాభ్యుదయోత్సవములు

కాకినాడ, జనవరి 8: స్థానిక పి. ఆర్ కాలేజీలో దశమాంధ్రాభ్యుదయోత్సవములు నేడు ఆరంభ మైనవి పైడా వెంకట నారాయణ గారు ప్రారంభోత్సవము జరిపిరి ఆహ్వాన సంఘాధ్యక్షుడు బండ్లమూడి విశ్వేశ్వర రావుగారు ప్రసంగించుచూ పోటివిద్యా విధానములో సంస్కృత, ప్రాంతీయ భాషలకు ఎక్కువ అవకాశములు కల్పించుచున్న ఈ 14 ఏండ్ల గడువులో ఇంగ్లీషు ప్రాబల్యము తొలగియుండ వచ్చునని రి. జాతీయాభివృద్ధి గోపాల కృష్ణయ్యగారు విద్యార్థులను పట్టీలు సలవరచుకొమ్మని హితోపదేశంగూడా, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు కంటే ఆంధ్ర ప్రాంతములలో ఐక్య సుహృద్భావాలు సుస్థిరముగా నెలకొనుట అవశ్యకమని చెప్పిరి.

కలకత్తా రేడియోకు 50 కిలోవాట్ల ట్రాన్స్మిటర్

కలకత్తా, జనవరి 8: నిజమైన ప్రజాస్వామ్య స్థాపనకు ప్రజలు తమకు సంబంధించిన అన్ని వ్యవహారములలోను ఉద్బోధితులై యుండుటవసరమని, దీనికు పౌరకృత్యము లేర్పరచుటందుకు అత్యంత సులభమైన సాధనమని భారత ప్రభుత్వ సమాచార, ప్రచారశాఖ మంత్రి శ్రీ దివాకర్ గారు కలకత్తా రేడియో స్టేషనులో 50 కి లో వాట్ల స్వల్ప ట్రాన్స్మిటరును ప్రారంభించుచు చెప్పిరి ప్రజలు ఒక్కచోట చేరి వార్తాప్రకటనను వినుట పౌరకృత్యములను రాష్ట్రీయ ప్రభుత్వములకు కల్పించవలెనని, విద్వాంసులు మున్నగువారు తమ ప్రజ్ఞతో సహకరించవలెనని, ప్రజలు బ్రాడ్ కాస్టులను జాగ్రత్తగా విని మేలుపొందవలెనని ఆయన చెప్పెను 1947 సం॥ ఆగస్టులో దేశములో 6 రేడియో స్టేషనులు మాత్రమే యుండెగా యిప్పుడు 20 స్టేషనులున్నవని, కలకత్తా ట్రాన్స్మిటరు ప్రారంభముతో ఆకాశవాణులను శాంతిపరకైనను సఫలము చేయు సాధనమని, ఈ ట్రాన్స్మిటరు బహుశక్తివంతమైనదని ఆయన చెప్పెను

గవర్నరు డా॥ కట్జూగారు రికార్డు ఉపన్యాసము గావించుచు ప్రజలు ఒక్కచోట చేరి పర్వవిషయములను చర్చించ వలసిన అవశ్యకతను స్పష్టము చేసిరి.

బి. ఎన్. రావుగారి లండన్ ప్రయాణం

నెహ్రూతో చర్చల నిమిత్తం

న్యూయార్కు, జనవరి 8 ఐక్యరాజ్య సమితికి భారతశాశ్వత ప్రతినిధియైన బి ఎన్ రావుగారు నెహ్రూతో మాట్లాడి రావడానికై తాను లండనుకు విమానంలో వెళుతున్నట్లు ప్రకటించినారు ఎప్పుడు వెళ్లేదీ లేదీ యింకా నిర్ధారణ కాలేదనీ, ఈ సమావేశం మామూలుగా జరిగే సమావేశమే కానిప్రత్యేక ప్రయోజనాన్ని ఉద్దేశించిందికాదనీ ఆయన చెప్పినారు కొరియా గురించిన వ్యక్తిత్రయ-యుద్ధ విరమణ సంఘంలో సభ్యులైన రామారావుగారు తాను లండను వెళి లోపుగానే ఐక్యరాజ్య కాశ్మీరు సంఘానికి సంఘంవారి నివేదికను సమర్పించే విషయంలో తన కర్తవ్యం తాను పూర్తి చేసుకునే వెళ్లుతారని తెలుస్తున్నది.

శ్రీ మెహతాబ్‌కు ఆంధ్ర వాణిజ్యమండలి స్వాగతం

సభ్యుల విజ్ఞప్తి

చెన్నపట్నం, జనవరి 8 యూనియన్ మంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారికి ఆంధ్ర వాణిజ్యసంఘ సభ్యులు ఈ వాళ మధ్యాహ్నం సంఘభవనంలో స్వాగతమొసగి ఆంధ్ర ప్రాంతంలో వ్యాపారపరిశ్రమాభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధవహించి దోహదమివ్వవలెనని విన్నవించిరి సంఘాధ్యక్షులు శ్రీ గుంటూరు నరసింహారావుగారు మెహతాబ్ గారికి స్వాగతం తెలుపుచూ వారు పెనుక ఒరిస్సా ప్రధానిగా నుండి ఒరిస్సా రాష్ట్రమును పారిశ్రామికముగా యేరీతిని అభివృద్ధిపరచుటకు శ్రద్ధతో ప్రయత్నించినదీ వివరించి, వారు ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంలో నున్నందున నాహాడా ప్రాజెక్టు నిర్వహింప బడునట్లు కృషి చేస్తే ఒరిస్సా యీ పైపుగల ఆంధ్రప్రాంతమున అధికాహారోత్పత్తి జరుగుటకు అవకాశం కలుగజేసిన వారగుదరని, యీ విషయంలో మంత్రిగారు శ్రద్ధ వహించవలెనని కోరిరి బట్టలమిల్లుల ధరలపై వర్తకులకు ప్రస్తుతం యివ్వబడియున్న లాభం 14% నుండి 20%కు పెంచవలెనని, మదరాసులో అమ్మకాలపన్నును ప్రతిలావాదేవీ సందర్భమున చెల్లించవలసి యుండుటన్నందున వర్తకుల లాభము తగ్గిపోవుచున్నదని వివరించిరి రాష్ట్రంలో ఇనుము గనులు, చక్కెర ఫ్యాక్టరీలు మున్నగువాటిని అభివృద్ధి పరచుటకు అవకాశము లున్నవని, ప్రభుత్వంవారి విషయములను పరిశీలించి పారిశ్రామికాభివృద్ధిలో వెనుకబడియున్న ఆంధ్ర ప్రాంతములో అభివృద్ధి బాగా జరుపుటకు ప్రయత్నం జరుగ వలెనని కోరిరి

శ్రీ మెహతాబ్ గారి ప్రత్యుత్తరము

శ్రీ మెహతాబ్ గారు ఆంధ్ర వాణిజ్య సంఘము వారొసగిన స్వాగతమునకు కృతజ్ఞతను తెలిపి సంఘమువారు అందజేసియున్న విజ్ఞప్తిలోని అంశములను చర్చించి సమాధాన మిచ్చుటకు తనకు వ్యవధిలేక పోయినందుకు విచారము సూచించుచూ, అందులో తెలిపిన ప్రతి అంశమునకు తాము వ్రాతపూర్వకమైన ప్రత్యుత్తరము సంఘాధ్యక్షునికి పంపగల మనిరి

మిల్లుబట్టల వర్తకులకు నిర్ణయమైయున్న 14% లాభము వారు అమ్మకాలపన్ను చెల్లించవలసిన కారణమున తగ్గిపోవున్నదనే సంగతి విషయమై ప్రత్యేకముగా ఆలోచించవలసిన సంగతియేయని మిల్లులవారు చిల్లర వర్తకులకు సరాసరిగా అమ్ముపద్ధతి గూర్చియు పై సంగతిగూర్చియు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులలో ఆలోచింపగలమనిరి. మదరాసుకు తాను వెళదలి పర్యాయము రావడంచేత ప్రాధ్యమైనంత ఎక్కువమందిని చూచి విషయములను తెలుసుకోవలెనని ఉద్దేశ్యములో తన కార్యక్రమము నిర్ణయమైనదనియు, అందువల్ల జాప్యధానముగా ఛార్జులు పెంపబడిరేకపోయినదనియు మరొక పర్యాయము వచ్చునపుడు ఆంధ్ర వాణిజ్యసంఘ కార్యక్రమమునకు ఎక్కువ సావకాశము ఉండునట్లు చూచెదమనిరి

శ్రీ టి వి. ఎతిరాజులుచెట్టిగారు వందనము లర్పించిరి.

లయోలా కళాశాల ఆర్థిక సంఘం

చెన్నపట్నం, జనవరి 8 "1937 లో ఒక రూపాయికి ఇవ్వబడు వాల్గురూపాయలు వస్తే సమానంగా ఉన్నది భారతదేశంలో ప్రస్తుతం జీవన సౌకర్యాలు వృద్ధి అయినా, జీవన ప్రమాణం చాలా తగ్గులోకి వచ్చింది" అని భారతపరిశ్రమల మంత్రిగారు శ్రీ కృష్ణ మెహతాబ్ గారు నేడు లయోలా కళాశాల ఆర్థిక సంఘంలో మాట్లాడుచూ తెల్పిరి.

మెహతాబ్ గారు మాట్లాడుచూ ప్రభుత్వం వారుపరిశ్రమలను జాతీయం చేస్తారనే ఉద్దేశ్యంలో పరిశ్రమకుడబ్బు పుట్టడంలేదనేమాట అపత్యమనియు, అక్రమ సంపాదన చేసేవారినుండి వసూళ్లుచేసే ప్రభుత్వ యంత్రాంగం కేంద్రమున పెట్టబడి పైకివస్తున్నదనిరి. అక్రమ బాయాల దర్యాప్తుకు ప్రభుత్వం వారొక కమిటీని నియమించినారనియు, అక్రమ బాయాలను వారు పట్టుకొనగలరనియు చెప్పిరి సామాన్య మానవులు పాటించుకొనవలసిన నియమాలను ప్రభుత్వం వారు త్వరలో ఏర్పరచగలరనిరి

ధరలు

మదరాసు, జనవరి 9

బంగారు - బండి నేటి ముద్యాహ్నం 1 గంటకు సవరకు 1-8 ఎడ్వర్డులొక్క సీల్సు టాక్సుతో సహా రు 76 8-0 పెట్లాబంగారు తులం 114 12-0 మూసబంగారు 113 0 0 సీసు బండి తులం 100 8 (రెడి) 190 0-0 వెండి తులం 1-8 1-15 0

పేర్కు సెనగ (581 పౌ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు (మెడీసన్- సేల్సుటాక్సుతో సహా) కొత్తదికోరమాండల్

రు 220 0-0

వేరుసెనగనూనె ఎక్సుపెల్లర్ (ఎనారేజి) లిలో 8% యాఫ్ యాఫ్ ఎ రు 445-0-0

టెంకాయనూనె (87½ పౌన్లుగల డబ్బా) ఒకటికి క్విలాక్ రు. 42 4-9

అముదం

500 పౌన్లుగల బారువ ఒకటికి "తిరుపత్తూరు" రు 435, 450

పంచదార

"హాపమ్‌పూర్" (2 అందరు) రు 98-18-4

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 8

మార్చి	43 60/43 60	మే	43 24/43 24
జూలై	42 79/42 79	అక్టోబరు	39 99/39 99
డిసెంబరు	39 57/39 57	మార్చి	39 /44 నా
మే	39 15/39 15		

మిడ్లింగు హాజరు	44 69
మార్చి (గరిష్ఠధర)	43 64
(కనిష్ఠధర)	42.81

మార్చివాయిదా ధరలు

నేటి ప్రారంభం	సెల	42 81
నిన్న		43.60

అభ్రకం ఉత్పత్తి పెరుగుదల

గూడూరులో మదరాసు గవర్నరు హర్షము

గూడూరు, జనవరి 6: ఈ వేళ మద్రాసు గవర్నరు భావనగర మహారాజు, మహారాణీ గారలు ఇచ్చటికి విచ్చేసిరి స్థానిక పంచాయతీబోర్డు అధ్యక్షుడు యర్రంశెట్టి లక్ష్మీనారాయణగారు తమ బోర్డుతరపున ఒక విజ్ఞప్తి పత్రమును గవర్నరు గారికి సమర్పించిరి అందు వారు సూచించిన విషయములపై ప్రభుత్వము తగు శ్రద్ధ చూపగలదని గవర్నరు గారు అనిరి

మద్రాసు మైకా ఎసోసియేషన్ తరపున విజయవాడ రామచంద్రారెడ్డి, దక్షిణ భారత అభ్రకపు గనుల యజమానుల సంఘం తరపున తిక్కవరపు రామారెడ్డి గార్లు విజ్ఞప్తిపత్రములను సమర్పించిరి ఆ విజ్ఞప్తిపత్రములలో భాగ అమెరికాలో తయారగుచున్న కృత్రిమ అభ్రకమువలన తాము నష్టపడగలమని విన్నవించిరి. అట్టి సందర్భమున ప్రభుత్వము ఉచిత రీతిని ఈ పరిశ్రమను పరిరక్షించగలదని గవర్నరుగారు చెప్పిరి ఈ రాష్ట్రములో గత వర్షము అభ్రకము 23 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తికాగా ఈ సంవత్సరము 34 వేల టన్నులవరకు ఉత్పత్తి అయినందుకు గవర్నరుగారు తమ హర్షమును వెలిబుచ్చిరి

తదనంతరము గవర్నరుగారు బూధర్ గారి అధ్వర్యమున జరుచున్న హరిజన కాలనీ పరిశీలనమును సందర్శించిరి (స్వ వి)

పత్తిపండించే విస్తీర్ణం పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 7 ఈ ఏడాది పత్తి పంటల అందజాల్ల వసుపరించి గతసంవత్సరంలో కన్న నూటికి పదివంతులు ఎక్కువ విస్తీర్ణంలో పత్తిపండిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఈరోజున చేసిన ప్రకటనలో ఉన్నది.

ఈ ఏడాది 1,00, 47 000 ఎకరాల భూమిలో పత్తిపండించడం జరుగుచున్నది గత సంవత్సరం 91, 83, 000 ఎకరాలలో మాత్రమే పత్తిసాగుచేసిరి

ఈ అంచనా 1950 సెప్టెంబరు నెల ఆఖరి వరకు మాత్రమే సంబంధించినది ఈ ఏడాది పత్తిసాగుచేసిన విస్తీర్ణం అంతిమంగా చేసే అంచనాలలో ఇంతకన్న అధికంగా ఉండవచ్చును.

గోగునార వ్యాపారమునకు లైసెన్సులు

మదరాసు, జనవరి 8: గోగునారవ్యాపారమునకు లైసెన్సు డీలర్లను నియమించుట గురించి మద్రాసుప్రభుత్వమువారు పరిశీలించుచున్నారు

రాష్ట్రములో ఉత్పత్తిఅయ్యే గోగునార అంతకూ పరాయిరాష్ట్ర వ్యాపారులు కొని వ్యాపారము చేయుట వలన రాష్ట్ర వ్యాపారులకు ఏమీ ప్రయోజనం వుండుటలేదనియు, అంగువలన గోగునార వ్యాపారమునకు లైసెన్సుపద్ధతి అమలు జరుపుట అవసరమని వ్యాపారస్థులు ప్రభుత్వమునకు విన్నవించుకొనిరి.

ఇవ్వాళ యూనియన్ ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ రాష్ట్ర మంత్రులను కలుసుకొన్నప్పుడు ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు ఈ ప్రస్తావన తెచ్చి గ, ఒరిస్సాలో ఇటువంటి చిక్కు వున్నదని, వారు కూడ ఈ మాదిరి ఆలోచనయే చేయుచున్నారని వారు చెప్పినట్లు తెలియుచున్నది రాష్ట్రపరిశ్రమల శాఖవారు ఈ విషయమై పరిశీలన చేయుచున్నారు.

గురప్పు పందెముల నిషేధం బిల్లు

మరో రెండేళ్లు వాయిదా

చెన్నపట్నం, జనవరి 8 గుర్రప్పందాల నిషేధపు బిల్లు 1951 ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలు గావలసినదానిని వాయిదా చేయుటకు నేడు మద్రాసు మంత్రివర్గం నిర్ణయించినదని ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి ఇది రెండేళ్ళవరకు వాయిదా చేయబడెనని తెలియుచున్నది గుర్రపు పందెముల పన్నువల్ల ప్రభుత్వమునకు పాలీనా కుమారు రు 26 లక్షల ఆదాయము వచ్చుచున్నది.

ఉద్యోగ వార్తలు:

మద్రాసు, జనవరి 8: రాజమండ్రి సెంట్రలు జైలు సూపరింటెండెంటు జె బి. బిల్ మాట్ కు జనవరి 15 నుండి రిటైరు అవుచున్న జనాబ్ యం: యం యూసఫ్ సాహెబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరుగ నియమించిరి.

కేలవు అనంతరం రసాదార్ల డివిజనల్ ఇంజనీరు శ్రీ యన్ టి జ్ఞానప్రకాశం తణుకు రద్దు ఫ్యాక్టరీ నిర్మాణ సందర్భమున ఆంధ్రా సుగర్సు లిమిటెడ్ వారిక్రింద పని చేయు నియమింపబడిరి.

ఫిలిప్స్

బైసికిల్ కలిగి ఉన్నందుకు మీరు గర్వించవచ్చును



రమ్యమైన ఆకారం సుఖప్రయాణం దీర్ఘకాలం మన్నిక — ఇవి ఫిలిప్స్ లక్షణాలు సైకిళ్ల తయారీలో అనుభవశాలి సమర్థులైన నిపుణులైన వివిధ రకాలవారే బ్రిటనులోని శ్రేష్ఠమైన ఉక్కుతో తయారైన ఈ సైకిల్‌లోని ప్రతిభాగమూ ఎంతో మంచి ఉపయోగానికైన తుదకు సంవత్సరాల తాలు అనేసమస్యలు రకైను చేయదిగినది నిర్దుష్టంగా నడిచేస్తుంది గనుకనే సులభంగా హాయిగా ప్రయాణం చేయడానికి వాటిలేనిది గనుకను. నిస్సందేహంగా ఫిలిప్స్ సైకిళ్లు మీరు కొనదగిన అత్యుత్తమమైన సైకిళ్లు ఎల్లప్పుడూ ఫిలిప్స్‌వే కొనండి— దీర్ఘకాలం మన్నికకు ఇది సమాదితమైనది

జగద్విఖ్యాతి గాంచినది

KP 28 T 8

J. A. PHILLIPS & CO LTD., BIRMINGHAM, ENGLAND

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్సు

1951 జనవరి నెలకు వేలం ప్రోగ్రాము

అన్యథా తెలిపిన తప్ప వేలము లన్నియు ఉదయము 10 గంటలకు ప్రారంభ మగును.

వరుస నంబరు	వేలము తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారులు
1	15 1 51	నావల్ స్టోర్సు డిపో అవడి.	మిగిలిపోయిన సి ఉ. పైపులు రోరియా రేకులు, హార్డువేర్, బిల్డింగు సామానులు	మెసర్సు మ్యూరే అండ్ కో, మదరాసు.
2	17 1 51 (మ గం 12)	ఇ ఎం, యార్డు వెల్లింగ్టన్	మిగిలిపోయిన శేలిప్సు గ్లాస్ వేర్ ఫిట్టింగ్స్ వగైరా	"
3.	18 1 51	గారిసన్ ఇంజనీరు, కోయంబత్తూరు,	మిగిలిపోయిన హార్డువేర్, ఎలెక్ట్రికల్ స్టోర్సు, పైపు ఫిట్టింగులు వగైరా	"
4	19 1 51	ఎం ఇ ఎస్. స్టోర్ యార్డు క్లయివు రైస్సు స్ట్రీట్	మిగిలిపోయిన లారీలు, హార్డువేర్ స్టోరులు.	"
5.	19 1 51 (నెం 4 వేలం బన తరువాత)	ఎస్ ఐ రైల్వే వర్క్సు పాప్సు గ్రిల్డన్ రాక్	మిగిలిపోయిన గాంట్రి	"
6	20 1 51 (మ గం 2)	నాగపట్నం పోర్టు	మిగిలిపోయిన మోటారు లాంచి.	"
7	17 1 51	డి డి ఎస్ గోదాను, పళ్లుల్లా రోడ్డు, మద్రాసు,	మిగిలిపోయిన వర్క్సిచర్ అయిటములు స్క్రాపులు వగైరా.	"
8	18 1 51	యు పి పాక్సు. అవడి	మిగిలిపోయిన బండ్లు	మెసర్సు ఇండస్ట్రీ అండ్ కో, మదరాసు
9.	19-1 51	సివిల్ ఏవియేషన్ మినంబాకం	మిగిలిపోయిన లారీలు	మెసర్సు మ్యూరే అండ్ కో, మదరాసు
10.	22 1-51	గారిసన్ యింజనీరు, పోర్టు వెంటు జార్జి మద్రాసు	మిగిలిపోయిన ఎమరీ గుడ్డ, డిస్టెంపర్ హార్డువేర్ స్టోర్సు కేలిప్సు ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంటు	"
11	25 1 51	ఎం ఇ ఎస్ స్టోరు యార్డు, తాంబరం.	మిగిలిపోయిన హార్డువేర్, ఎలెక్ట్రికల్ స్టోర్సు పెయింట్లు డిస్టెంపర్, పైపు ఫిట్టింగులు మెంగుబారు వెంకటు వగైరా	"
12	29 1 51	3 ఇ డి ఐ ఏ ఎస్ అవడి	మిగిలిపోయిన బ్లాక్సు టాకిల్, ఎయిర్ క్రాఫ్టు ఇన్‌స్ట్రుమెంట్లు లోపులు. పెయింట్లు వార్నిషులు, వీలెరర్లు ట్యూబింగ్ వగైరా	మెసర్సు గ్యాలీ అండ్ కో, మదరాసు
			శాల్వేజి ఏరో ప్యాక్సు,	"
13	29 1 51	ఇ ఎం ఇ విశాఖపట్టణము	శాల్వేజి బండ్లు	"
14.	29 1 51 (నం 13 వేలం బన తరువాత)	సప్లయి సబ్ డిపో విశాఖపట్టణము	మిగిలిపోయిన నేతి డబ్బాలు	"
15	30 1-51 31 1 51	ఐ ఎన్ ఎస్ డి వాల్తేరు.	మిగిలిపోయిన హార్డువేర్ అయిటములు ప్యాకింగు సామానులు వగైరా	"
16	31 1 51 (నం 15 వేలం బన తరువాత)	ఇండియన్ నావల్ ఆర్మమెం

కీళ్ల పట్లు నడుము నొప్పి
64 వాతములు

గడుడదరము 1—5 దినముల ఉదయమున వరుసగా సేవించిన బంగైన పట్లు పూర్తిగ నయమగును తాలి 2 రోజులు విశేషమగును రు 7/

గడుడదరము 11— పట్లు ఒకటి రెండు కీళ్లలోనుండిన పైన మర్దించుచు వచ్చిన నయమగును 1 డబ్బు రూ 4/- 2 డబ్బులు రూ 7/- ఇతర వివరములకు వ్రాయుడు

Sole Distributors
BHARAT PHARMACEUTICALS
5 First St Sait Colony Egmore Madras

అమ్మకము

క్లిన్కర్ వరక్ మాడర్ హారిజాంటల్ మగర్ కేజ్ క్రషర్లు, యంత్రము 8/12 10/11 కూపర్ యింజన్లు బాంబార్డు వర్కర్ శిక్షణ, 4, 6 హెచ్ పి లిసర్ మాడల్ పెటనే దెలవరికి మద్రాసులో కొరకును కావలసినవారు

సూర్యన్ ట్రేడింగ్ కంపెనీ,
21 లింగిచెట్టివీధి మద్రాసు
Grams "GOSUTRA"

టెండరు
అనంతపురం జిల్లా బోర్డు ఆఫీసు

ద్రిందుమూలముగ తెలియజేయున దేమనగా, 1951-1952 సంవత్సరమునకు అనంతపురం జిల్లా బోర్డు ఆమ్మపనులకు గాను సీల్డు టెండర్లు 19-1-1951 తేదీని 3 గంటల లోపల పంపుకోవలయును. టెండర్లు ప్రకటన నకలు నమూనా ఫారములు దరఖాస్తు పైన పంపబడును

(సం) కె. వి. వేమా రెడ్డి,
28-12-1950 ప్రెసిడెంటు

నోటీసు
మదరాసు యెస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్, విజయనగరం

O P. No. 809/50

పిటిషనర్లు -పుప్పల నరసింహ శర్మ, పుప్పల కృష్ణయ్య

నెల్లూరుజిల్లా వెంకటగిరి జమీనులోని అక్కరపాక అగ్రహారము పట్టా కర్తారు వారు దిపాజిటు చేసిన కంపెన్సేషన్ మొత్తములో నుంచి తమ భాగం వారూపా రాబట్టుకొనుటకు పైపిటిషనర్లు జారులు చేసిన పిటిషన్ తేది 14-2-51 దిని నెల్లూరు సబ్కోర్టులో విచారణకు వాయిదా వేయబడియున్నది గాన ఆక్షేపణ లున్నవారు తెలుపుకొనవచ్చును.

జి. వి. సుబ్రహ్మణ్యం,
పిటిషనర్ల అడ్వొకేటు, నెల్లూరు, 6-1-51

1945 మద్రాసుసిటి యింప్రూమెంటు ట్రస్టు అక్టు 47 సెక్షన్ క్రింద నోటీసు
వజ్జప్పచేరి యింప్రూమెంటు స్కీము

ద్రిందుమూలమున తెలియపరచున దేమనగా, దిగువ షెడ్యూలులో వివరించిన పద్దులలో చేరిన యేరియాకు మద్రాసు సిటీ యింప్రూమెంటుయొక్క ట్రస్టీల బోర్డు వారు ఒక యింప్రూమెంటు స్కీమును తయారుచేసియున్నారు

2 దిగువ చూపియున్న మెంటల్తోసహా స్కీము వివరము లన్నియును మద్రాసు, త్యాగరాయ నగరు, నం 60, గోపతి నారాయణస్వామి రోడ్డునందలి బోర్డువారి ఆఫీసులో పనిదినాల యెప్పుడైనను ఆఫీసు వేళలలో (ఉదయము 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు) ఉచితముగా చూచుకోవచ్చును.

(a) స్కీములయొక్క డ్రాఫ్టు క్లాజులు
(b) అభ్యయిరు చేయదలచిన భూముల స్టేటుమెంటు.
(c) టౌటర్ మెంటు ఫీ వసూలు చేయదలచిన భూముల స్టేటుమెంటు.
(d) స్కీములో చేరిన యేరియా పటము (ప్లాన్ నం 1)

3 పై పేర్కొనా (a) నుండి (d) వరకు గల అంశములలో తెలిపిన చూపియున్నట్లు కాపీలు రు 2—12—0 కొక్కటి చెల్లించి బోర్డు ఛేర్మన్ గారి వద్దనుండి పొందవచ్చును స్కీము భాగముగా చేరియున్న లే అవుట్ ప్లాను కాపీ (ప్లాన్ నం 2) గూడ ఒక్కొక్క దానికు రు 1—12—0 వంతున చెల్లించి ఛేర్మన్ గారి వద్దనుండి పొందవచ్చును

4 స్కీములో నున్న ప్రతిపాదనలకు యేవయిన ఆక్షేపణ లున్నయెడల అవి వ్రాతమూలముగా పంపి వో బోర్డు ఛేర్మన్ గారికి 10—3—1951 తేదీలోగా తీసుకొనబడును

షెడ్యూలు

ఏరియా పద్దులు :

ఉత్తరం : పెరంబూరు ఆర్ ఎస్ నం 218

తూర్పు, దక్షిణం ఒకేరీ పల్లం.

పడమర : కుక్సు రోడ్డు.

మద్రాసు సిటీ యింప్రూమెంటు ట్రస్టీల బోర్డువారి తరఫున వారి ప్రకటింపబడినది

మద్రాసు, 5-1-51 } ఏ. రాఘవ రెడ్డి, చేర్మన్ మద్రాసు సిటీ యింప్రూమెంటు ట్రస్టీల బోర్డు

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగగడ్డలు వ్యాధులకు, గ్యారంటీ చికిత్స క్యాటలాగుకు చిరునామ వి రెడ్డి అండ్ కో, "భాస్కర రాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

భారతదేశ పరిశ్రమాభివృద్ధికి ప్రతిబంధకములు
విశ్వేశ్వరయ్యగారి అభిప్రాయాలు

బొంబాయి, జనవరి 7 బొంబాయిలో నేడు జరిగిన అఖిలభారత పారిశ్రామిక సంస్థల సమావేశ ఎధిక్షుండు పారిశ్రామిక వేత్త అయిన యం విశ్వేశ్వరయ్యగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి -

దేశములోని పరిశ్రమలు వృద్ధి కావలె నంటే రాజకీయ పక్షాభిమానముతోను, పార్టీ విద్వేషములతోను గవర్నమెంటు వ్యవహరించకూడదు పాతకాలమునాటి సిద్ధాంతములు విడవాడవలెను వ్యాపార వ్యవహారదృష్టితో ప్రవర్తించి పెద్దపెద్ద పరిశ్రమలను నెలకొల్పుటకై తగిన పెట్టుబడి ద్రవ్యము నిరర్థ్యంగరముగా లభించునట్లు చేయవలెను పరిశ్రమలు భారీ పరిశ్రమలు వృద్ధికాకపోవుటకు కారణము పెద్దకారణములు కలవు

(1) పెద్ద పరిశ్రమలను ప్రభుత్వము వశపరచుకొనబడుచున్నవని గవర్నమెంటు చెదరించుచుండుట (2) పెట్టుబడిద్రవ్యము సమృద్ధిగా తేకపోవుట. (3) పరిశ్రమలకు సంబంధించిన లెక్క వివరములు క్రోడీకరింపబడి యుండకపోవుట (4) పాంతిక యంత్ర పరిశ్రమల నిపుణులు సమర్థులైనవారు తగినంత మంది తేకపోవుట

ప్రయివేటు ఆసాములు సాంతపరిశ్రమలను నెలకొల్పుటకు గవర్నమెంటు వారు ప్రోత్సహించవలెను. పరిశ్రమలను ప్రభుత్వం వశపరచుకొనలేదని చెదరింపు మాని వేయవలెను. అట్టి చెదరింపును ఉపసంహరించుకోవలెను పరిశ్రమల అభివృద్ధికొరకు కావలసిన లెక్కవివరములు సంపాయించి పారిశ్రమల భాగస్థులకు, ప్రభుత్వమునూ కలిసి సేకరించి క్రోడీకరించవలెను పరిశ్రమలకు కావలసినప్రమాణాలను తీర్చియతు చేసి అయా శాఖలయందు నిపుణులనుంచిగూడ శాస్త్ర ప్రవీణులను రప్పించవలెను

కేంద్ర ప్రభుత్వపు పరిశ్రమల శాఖ సహకారమంత్రిక్రింద రెండు అనుసంధాన కమిటీలు ఉండవలెను. పరిశ్రమల అభివృద్ధికై యీ కమిటీలు కొన్ని పథకములను తయారు చేయవలెను. అందుకు బదులుగా గవర్నమెంటువారొక పథకమును తయారుచేసి చూపినయెడల నేతప్ప, అక మిటీల నిర్ణయించిన పథకములను గవర్నమెంటు అమోదించవలెను

భారీ పరిశ్రమలను జేయుటకును అన్ని రాష్ట్రాలలోను వృద్ధిచేయుటకును అట్టి భారీ పరిశ్రమలను ప్రయివేటు ఆసాములు నెలకొల్పునట్టుగా ప్రోత్సహించి, వాటిని నిర్వహించు విషయములో గవర్నమెంటు కూడా బాధ్యత వహించవలెను. అట్టి పరిశ్రమల కేంద్రప్రభుత్వపు ఆజమాయిషీలో ఉండవలెను. అంతేగాని, భారీపరిశ్రమలపై పూర్తిగా గవర్నమెంటువారే సర్వాధికారమును వహించవలెనంటే భావ్యముకాదు ప్రయివేటు పరిశ్రమలను పెంపొందించు విషయములో పలహారాలు నిచ్చుటకై ఇంజనీర్ల సలహాసంస్థ కొరకై గవర్నమెంటువారు ఏర్పాటు చేయవలెను కొన్ని పెద్ద పరిశ్రమలను నెలకొల్పు విషయములో పారిశ్రామికులు తయారుచేసి నివేదించిన కొన్ని పథకములను గవర్నమెంటు పరిశీలించకుండా గవర్నమెంటు తూకీభావము వహించి యుండుట గర్హింపదగిన విషయము.

భారతదేశములో మరొక రెండు పెద్ద ఉక్కు ఇనుము ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయవలెనను స్కీముల విషయములో గవర్నమెంటు ఏవిధమైన నిర్ణయమును జరుపలేదు ద్రవ్యలోటేకారణమే అందుకు కారణమని అన్నారు ఈ కాలపు పారిశ్రామికాభివృద్ధికి కట్టి బొగ్గు విద్యుత్ యినుము చాలా అవసరమైయున్నది అట్టి యినుమును విశేషంగా తయారు చేయవలసి యున్నది. పోటారు కార్లను కూడా యీ దేశంలో విశేషంగా ఉత్పత్తి చేయవలెను. అందుకు గవర్నమెంటు త్యాగసహకారం ఉండాలి గవర్నమెంటు పన్నులను ఆ పరిశ్రమకు తగ్గించాలి తయారైన మోటారుకార్లను గవర్నమెంటు గ్యారంటీగా కొని ప్రోత్సహించాలి భారతదేశ రక్షణకు హిందూస్థాను విమాన ఫ్యాక్టరీ చాలా అక్కరకు కావలదు కొని దాని విషయములో గవర్నమెంటు లక్ష్యము చూపడం లేదు

ఈ ఎధిలో యీ క్రింది తీర్మానములు చేయబడెను పరిశ్రమలకు ముఖ్యావసరమైన ముడిసరుకులను తగినంత ప్రమాణము వరకు దిగుమతి చేసికొనుటకు అవకాశమును గవర్నమెంటు గ్యారంటీ చేయవలెను అట్టి విదేశీయ ముడి సరకులను రెప్పించుకొనుటకు విదేశీ ద్రవ్య మూరకం సమృద్ధిగా ఏర్పాటు చేయవలెను

దక్షిణ ఆసియా రాజ్యాల తమ ఆర్థికాభివృద్ధికై పరస్పరముగా తోడ్పడుటకు గాను కొలంబో ప్రణాళిక క్రింద ఉపకరించునని హర్షించుచూ రెండవ తీర్మానము చేయబడెను

సర్దారు పటేలుగారి మరణము పై సంతాపమును వెలిబుచ్చుచు యీ మహాసభ కేంద్రకమిటీ తీర్మానములు చేసెను

పారిశ్రామికుల వైఖరి
అత్యంత శోచనీయమని కాంగ్రెసు పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 6 దేశ ఆర్థిక పరిస్థితిని తొలగించుటకు భారత ప్రభుత్వము జాతి చేయుచున్న కృషియెడల పారిశ్రామికులు కలవలంబించుచున్న వైఖరి అత్యంత శోచనీయమైనదని ఏ. ఐ. సి. సి. కార్యాలయము వారి పక్షపత్రిక 'ఎకనమిక్ రివ్యూ' చెప్పుచున్నది 'స్వాతంత్ర్యము చేకూరినది లగాయతు వారు తమకు అయిబ్బందులు నష్టపడినవని, ఈయిబ్బందులున్నవని గగ్గోలు పెట్టుచుండిరి పరిశ్రమలను జాతీయముచేయుటవల్ల పన్నులు హెచ్చుగానుండుటవల్ల, రవాణా సౌకర్యములు తేకపోవుటవల్ల తమకు కలుగుచున్న యిబ్బందులను వారు తెలుప ప్రారంభించిరి. ఇప్పుడు పరిశ్రమలను జాతీయముచేయు విధానము అవుచేయు బడినదనిరవాణా యిబ్బందులు యిప్పుడేమియు లేవు. ఐనప్పటికి యింకా పన్నులు తగ్గించవలెనని, కంట్రోలు తక్కువ చేయవలసినదనీ వారు కోరుచున్నారు వారి కోర్కెలను బట్టి చూచిన యెడల వారు పూర్తిగా స్వేచ్ఛా వాణిజ్యమును కోరుచున్నట్లు కనిపించుచున్నది ప్రాతిస్వేచ్ఛా వాణిజ్య పద్ధతికి మరలుట ఈ కాలములో సాధ్యము కాదని పండిత నెహ్రూగారు ప్రకటించి యేయున్నారు' అని పత్రిక వ్రాయుచున్నది.

పాక్ - భారత వాణిజ్యము విషయమై పత్రిక ప్రస్తావించుచు ఈ రెండు దేశములకు ఒడంబడిక అవసరమే యైనప్పటికి రెండు దేశములు పరస్పరాక్రమణములని భారతదేశము మాటి మాటికి చెప్పుచుండు ధోరణిని నిరసించు చున్నది. విభజనానంతరము పత్తి జనపనార సరఫరా తగినంతగా లేకపోవుటవల్ల భారతదేశము యెట్లు యిబ్బందులు పడుచున్నదో పాకిస్థానుగూడ అట్టులే యిబ్బందులు పడుచున్నదని పత్రిక చెప్పుచు పాకిస్థాను తొణకకుండా నున్నప్పుడు భారతదేశము పరస్పరాక్రమణ సిద్ధాంతమును మాటి మాటికి ఉచ్చరించుటవల్ల రాయబారములలో భారతదేశస్థితి దుర్బల మగునను చున్నది

ఆదాయమునకు మించి ఖర్చు చేయుటవల్ల నే ధరలు పెరగుచున్నవని, జీవితఖర్చులు పెరుగుచున్నవని, ఉత్పత్తి తగ్గుచున్నదని సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త వెంగాలు చెప్పిన మాటలను పరిశీలించుచు భారతదేశమువంటి అభివృద్ధి కాని దేశములలో యిది గొప్ప నేరము కాదను చున్నది. ప్రపంచము క్షీణగమనమును ముందుకు పోవుచున్నప్పుడు భారతదేశము ఉన్నచోటనే యుండుట ఉపద్రవకరమనుచున్నది రైల్వేల విషయములో ఆదాయమునకు మించి ఖర్చు చేయవలసివచ్చునని, రైల్వేల పునర్నిర్మాణము పై ఖర్చు చేయనియెడల రవాణా సౌకర్యములు లేకపోవుటవల్ల ధరలు పెరుగునని, వానిని ప్రభుత్వమువారు అరికట్టుట దుర్ఘటమగునని పత్రిక చెప్పుచున్నది.

ఫక్తూనిస్థాన్ కేంద్రప్రభుత్వం
త్వరలోనే ఏర్పడగలదని ప్రాంతీయ పరిషత్ నాయకుడు జహీరుద్దీన్ రంజానీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 7 "త్వరలోనే పక్తూనిస్థాన్ కేంద్రప్రభుత్వం స్థాపించబడుతుంది ఇప్పుడు 8 జాతీయ పరిషత్ల క్రింద సంఘటితమైయున్న 50 లక్షల మంది పఖ్తూన్ ప్రజలు యీ ప్రభుత్వం క్రింద ఉంటారు" అని పఖ్తూనిస్థాన్ మధ్య ప్రాంత జాతీయ పరిషత్ అధ్యక్షుడు జహీరద్దీన్ రంజానీగారు నేడిక్కడ ప్రకటించారు

రంజానీగారు ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్న ఆఫ్ఘన్ పత్రికా ప్రతినిధి సంఘంలో సభ్యుడు

"ప్రస్తుతం పాకిస్థాన్ పఖ్తూనిస్థాన్ పట్ల అనుసరిస్తున్న 'లవ్' విధానాన్ని మార్చుకోకపోతే, భయంకర సంఘర్షణ ప్రారంభమై ప్రపంచశాంతిని భంగపరచగలదని ప్రపంచానికి చాటిచెప్పటమే, నేను ఇక్కడికి రావటంలో నాకుగల ఉద్దేశ్యం" అని ఆయన ఉద్ఘాటించారు

"పఖ్తూనిస్థాన్‌లో ఉత్తర ప్రాంత జాతీయ పరిషత్, మధ్య ప్రాంత జాతీయ పరిషత్, దక్షిణప్రాంత జాతీయ పరిషత్ అని ఉన్నవి. మొదటి పరిషత్ ప్రాంతంలో మొహ్మన్డ్, బిషోర్ మొదలైన జాతులు ఉన్నవి దాని కేంద్రస్థానం జియారత్ కాగ్. మధ్యప్రాంత పరిషత్ క్రింద ఎక్కువగా జతీరీ జాతి ప్రజలు ఉన్నారు జతీరీ జాతి కుటుంబ ఇఫ్రిదీ కేంద్రమైన జర్వీక్‌లో నే దాని కేంద్రంకూడా ఉన్నది. దక్షిణప్రాంత పరిషత్ కేంద్రం పాక్ పరిధ్దులకు 80 మైళ్ళ దూరంలో ఉన్న తోబాలోఉన్నది ఇవన్నీ కొండజాతి ప్రాంతంలోనే ఉన్నవి

ఇప్పుడు ఈమూడు పరిషత్తుల క్రిందనూ ఉన్న ప్రాంతంలో మొత్తం 50 లక్షలమంది ఉంటారని చెప్పవచ్చును పఖ్తూన్ కేంద్ర ప్రభుత్వం ఏర్పడితే, చిత్రాల్ నుంచి బెలూచిస్థాన్ వరకూ గల ప్రాంతాన్ని ఏకం చేయగలదని పఖ్తూన్‌లు ఆశిస్తున్నారు. ఇప్పుడు ఉన్న మూడు పరిషత్తులూ స్వతంత్రంగానే ఉన్నప్పటికి పరస్పర సద్భావంతోనే ఉన్నవి ఈ మూడింటినీ కలిపి కేంద్ర పఖ్తూన్ ప్రభుత్వాన్ని త్వరలోఏర్పరచటంసాధ్యమే

ఇక్కడికి వచ్చిన జాతి ప్రజలకు ఆధ్యాత్మికంగానూ, పరిపాలనాపరంగానూ తాను ఒక్కడు గా ఉన్నాడు ఆప్రాంతంలో ప్రజలకు అయిన మీదగల గౌరవం, విశ్వాసాలను విస్మరించలేము ప్రజలస్వాతంత్ర్యపోరాటంలో అయిన వారి సేవలన్నీ మరచి మోసగించ లేదు అయినకు ఇప్పుడు 55 సంవత్సరాలు. పెళ్లి అయినది కాని సంతానం లేదు. ఆయన అసలు పేరు మిర్జా అలీఖాన్" అని రంజానీగారు వివరించారు

రంజానీతో పాటుగా వచ్చిన ఇతర పఖ్తూన్ నాయకులలో ఈ క్రింది వారు ఉన్నారు. అబ్దుల్ కాదిర్ ఖాన్ (దక్షిణ పఖ్తూన్ పరిషత్ అధ్యక్షుడు), మీర్జాన్ ఖాన్ గయూన్ (ఉత్తర పఖ్తూన్ పరిషత్ సభ్యుడు) వీరు ఆఫ్ఘనిస్థాన్ ఇరాన్ ఇరాక్‌ల నించి అనేక కష్టాలుపడి ఇక్కడికి వచ్చారు.

పఖ్తూన్ రచయిత లందరూ పఖ్తూన్ పతాక చిహ్నంతో ఉన్న పరికాలను ధరించారు. పల్లె అంచులుగల ఎర్రటి గుడ్డ మీద, నుంచు కొండెల మీదుగా ఉదయిస్తున్న సూర్యుడు చిత్రింపబడి ఉన్నది. వీరి గౌరవార్థం ఢిల్లీలో ఆఫ్ఘన్ రాయబారి దాని పయాబుల్లా నేడు విందు చేశారు.

తంతి తపాలా శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 7 1949-50 సంవత్సరములో తపాలా తంతి శాఖా నిర్వర్తించిన కార్యకలాపములలో విశేషాలు తపాలా స్కీము, ఎవరియిండ్లలో వారు పోసులు పెట్టుకొనునట్లు ప్రోత్సహించుపద్ధతి, హిందీలో లేఖిగ్రామములు పంపుపద్ధతి ముఖ్యమైనవిగానున్నవి

తపాలా తంతి శాఖా వార్షిక నివేదిక ద్వారా 1949-50 సంవత్సరములో దేశము నందలి పోస్టాఫీసులు 216 కోట్ల 60 లక్షల వస్తువులు పంపెను వీటిలో 7 కోట్ల 80 లక్షల వస్తువులు రిజిస్టర్డు వస్తువులు నివేదిక సంవత్సరములో పోస్టాఫీసులు 4 కోట్ల 83 లక్షల మనీ ఆర్డర్లను 160 కోట రూపాయలు విలువ చేయు వానిని పంపెను. 2 కోట్ల 62 లక్షల టెలిగ్రామములను పంపెను ట్రంక్ ఫోను పిలుపుల సంఖ్య 52 లక్షలు

నివేదిక సంవత్సరములో తపాలా శాఖ 88 66 50,500 రూపాయలు ఆర్జించెను 81,25 59, 814 రూపాయలు ఖర్చు పెట్టెను లాభం 2,40 90,736 రూపాయలు

1950 సంవత్సరం మార్చి 31 తేదీన దేశములో 21,842 స్థిరమైన పోస్టాఫీసు లుండెను వీటిలో గ్రామ ప్రాంతములయందలి పోస్టాఫీసులు 17,865, పట్టణప్రాంతములలోనుండిపోస్టాఫీసులు 8,977

విమానతపాలా స్కీము ఫలితముగా దేశము నందలి రవాణామార్గములపై పంపిన తపాలా హెచ్చెను 1948-49 సంవత్సరములో 18 93 000 మంది పౌనుల బరువుగల వస్తువులు రవాణాయైయుండెగా, నివేదిక సంవత్సరములో 52 08,000 పౌండ్ల తూకముగల వస్తువులు రవాణాయయ్యెను

ప్రజల సేవింగ్స్ సర్టిఫికేట్లలో పెట్టుబడిపెట్టిన ద్రవ్యం మొత్తం 28 కోట్ల 80 లక్షల రూపాయలు పెట్టుబడిదార్లకు చెల్లించిన మొత్తం 8 కోట్ల 70 లక్షలరూపాయలు

నివేదిక సంవత్సరములో తపాలా బట్వాడా విషయమై 5,16,782 ఫిర్యాదులు వచ్చెను గత సంవత్సరం 5,68,141 ఫిర్యాదులు వచ్చియుండెను టపా బట్వాడాపనులు గత సంవత్సరంకంటె బాగా జరుగుటవల్ల నే ఫిర్యాదులు తగ్గినవని నివేదిక చెప్పుచున్నది

సంవత్సరాంతమున తపాలా, తంతిశాఖలలో 1,75,000 ఉద్యోగులుండిరి వీరిలో 49,752 శాశ్వతోద్యోగులు ఈ శాఖలో పని చేయుచున్న స్త్రీల సంఖ్య 2,640 గత సంవత్సరము 2,662 మంది స్త్రీలు మాత్రమే ఈ శాఖలో ఉద్యోగములు చేయుచుండిరి

తపాలా శాఖ
ఆదాయం పెరిగింది

న్యూఢిల్లీ, జనవరి 7 1949-50 సంవత్సరములో తపాలా శాఖ ఆదాయం 2 కోట్ల 40 లక్షల రూపాయలు పెరిగినదని తపాలా తంతి శాఖా నివేదిక తెలుపుచున్నది

ఈ సంవత్సరములో తపాలా శాఖ 88 66 50,500 రూపాయలు ఆర్జించెను 81,25 59, 814 రూపాయలు ఖర్చు పెట్టెను లాభం 2,40 90,736 రూపాయలు

1950 సంవత్సరం మార్చి 31 తేదీన దేశములో 21,842 స్థిరమైన పోస్టాఫీసు లుండెను వీటిలో గ్రామ ప్రాంతములయందలి పోస్టాఫీసులు 17,865, పట్టణప్రాంతములలోనుండిపోస్టాఫీసులు 8,977

విమానతపాలా స్కీము ఫలితముగా దేశము నందలి రవాణామార్గములపై పంపిన తపాలా హెచ్చెను 1948-49 సంవత్సరములో 18 93 000 మంది పౌనుల బరువుగల వస్తువులు రవాణాయైయుండెగా, నివేదిక సంవత్సరములో 52 08,000 పౌండ్ల తూకముగల వస్తువులు రవాణాయయ్యెను

ప్రజల సేవింగ్స్ సర్టిఫికేట్లలో పెట్టుబడిపెట్టిన ద్రవ్యం మొత్తం 28 కోట్ల 80 లక్షల రూపాయలు పెట్టుబడిదార్లకు చెల్లించిన మొత్తం 8 కోట్ల 70 లక్షలరూపాయలు

నివేదిక సంవత్సరములో తపాలా బట్వాడా విషయమై 5,16,782 ఫిర్యాదులు వచ్చెను గత సంవత్సరం 5,68,141 ఫిర్యాదులు వచ్చియుండెను టపా బట్వాడాపనులు గత సంవత్సరంకంటె బాగా జరుగుటవల్ల నే ఫిర్యాదులు తగ్గినవని నివేదిక చెప్పుచున్నది

సంవత్సరాంతమున తపాలా, తంతిశాఖలలో 1,75,000 ఉద్యోగులుండిరి వీరిలో 49,752 శాశ్వతోద్యోగులు ఈ శాఖలో పని చేయుచున్న స్త్రీల సంఖ్య 2,640 గత సంవత్సరము 2,662 మంది స్త్రీలు మాత్రమే ఈ శాఖలో ఉద్యోగములు చేయుచుండిరి

గ్రామరక్షణ దళాలను వెంటనే స్థాపించాలి
ఆంధ్రజిల్లాలో కమ్యూనిస్టు గెరిల్లా చర్య రంగాగారి హెచ్చరిక

విజయవాడ, జనవరి 8: గుంటూరు, కర్నూలు నెల్లూరు జిల్లాలలో ఇటీవల కమ్యూనిస్టు పిడికి ప్రాంతములలో పర్యటించి వచ్చిన రంగాగారు, కమ్యూనిస్టులు తమ హింసాకాండను నిర్భయముగా కొనసాగించుచున్నారని, ఇప్పటి నిన్న పత్రికా విలేఖరులతో చెప్పిరి. కమ్యూనిస్టులు నవీన యాంత్రిక పరికరములను నుపయోగించి గెరిల్లా పద్ధతులలో పోరాటము సాగించుచున్నారనిరి ఆయా గ్రామస్థులు వెంటనే గ్రామరక్షక దళములుగా నేర్పడవలెననియు, కాంగ్రెసు పేరాదళ స్థాపనకు అవకాశములు కల్పించ వలెననియు సూచించిరి

'జాతీయ వ్యవసాయ విధానం అవసరం'
గోవిందవల్లభపంత్ ఉద్ఘాటన

కోయంబత్తూరు, జనవరి 7: కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల బహుమానప్రదానోత్సవములో ఉపన్యసించుచూ చెప్పిరి బ్రిటిష్ పరిపాలన సమయమున వ్యవసాయవిద్య నభ్యసించిన వారిలో 100 కి 90 మంది ఏదోఉద్యోగములో చేరగోరు చుండిరని, విద్యావిధానము లోపభూయిష్టమైనదని యింకొందల్ల స్పష్టపరుచుచున్నదని ఆయన చెప్పుచు ఈ లోపములు పరిశీలించి వ్యవసాయవిద్య నభ్యసించినవారు వ్యవసాయమును వృత్తిగా చేపట్టునట్లు చేయవలెనిరి. 'ఇప్పటి విద్యనభ్యసించువారు పేపకులు గానుండక యజమానులుగా నుందురు' అని మన ఉత్తమ విద్యాసంస్థల ద్వారమున పై విధంపబడి నుండవలెనని వ్యవసాయ పరిశోధనము అత్యావసరమని పండితపంత్ గారు చెప్పిరి. ఇదివరకుజరిగిన పరిశోధనలవల్ల గోధుమ, జనపనార, పత్తిపంటలలో అభివృద్ధి పొడినూనినదని ఆయనచెప్పుచు ఈ పరిశోధనలను ఆదరణలో పెట్టుట అత్యావసరమనిరి అమెరికాలో అనుసరించు పద్ధతులవల్ల అభివృద్ధి వ్యవసాయపద్ధతే పూర్తిగా మారిపోయిన దని ఆయనచెప్పుచు మన దేశములో కూడ అట్టిపద్ధతి ననుసరించుట అవసరమనిరి మన విద్యావిధానము గ్రామముల అభివృద్ధికి ప్రాధాన్యమునిచ్చు దృష్టిని అలవరుచుకొట్టేదిగా నుండవలెనని పండితి పంత్ గారు చెప్పిరి

ఆహారధాన్యోత్పత్తి విషయంలో క్రమవిధానం అవసరం

కోయంబత్తూరు, జనవరి 8: ఆహారధాన్యోత్పత్తివిషయంలో క్రమవిధానంఅవసరమని, ఒకప్లాన ప్రకారం ఆహారధాన్యోత్పత్తి అభివృద్ధిలోకి తెస్తే అదిప్రపంచశాంతి రక్షణకు దోహదం కల్పించడంలో ఎంతో తోడుపడుతుందని బ్రిటిష్ వ్యవసాయ శాస్త్రజ్ఞుడు సర్ జాన్‌రస్సెల్ నేడిచ్చట వ్యవసాయకళాశాలలో ఉపన్యసించారు.

ప్రపంచంలో సాధ్యకించుకొనదగిన విధానములు ఎన్నోవున్నాయి వాటిని సాగలించుకొనుతీసుకురావడంలో కొన్ని కష్టాలున్నాయని అంగీకరించినా, శాస్త్రీయవిజ్ఞానం సహాయంతో వాటిని సాధించవచ్చునని ఆయన అన్నారు

భారతప్రభుత్వం ఆహార విషయంగా స్వయంపమృద్ధం కావాలని పట్టుదలవహించి పనిచేయడం పర్ హర్సెల్ వర్ణించారు.

కెనడాలోనికి ఆసియా వాసుల ప్రవేశం
వలస నిబంధనల మార్పులు

అట్టావా, జనవరి 6: కెనడాలోనికి వలస వచ్చే వారిని గూర్చిన వలస నిబంధనలయందు మార్పులు చేయబడెనని నేడు కెనడా ప్రభుత్వపు వలస వ్యవహార శాఖ మంత్రి జాల్డరు హారిస్ ప్రకటించెను

కెనడా శాసనములు ఇతర దేశాలలోని ఆసియా వాసులను వివాహమాడి పంతానం పొందిన యెడల, కెనడా వారలకు ఆ రీతిగా భార్యలైన ఆసియాజాతి వారును, అట్టి దంపతుల కాలూకు పెండ్లికాని పిల్లలును కెనడాలోనికి వచ్చి నివసించదగవచ్చునే నిబంధన యిదివరకే ఉన్నది కెనడాస్త్రీలు ఆసియావాసులను వివాహమాడిన యెడల అట్టి ఆసియాజాతి వారి భార్య అను వారి కాలూకు పెండ్లికాని పిలలునుకూడా కెనడాకు వచ్చి నివసించదగవచ్చునని యిప్పుడొక సవరణ చేయబడెను. ఈ క్రొత్తమార్పు నిబంధన జపానువారి విషయములో వర్తించదు జపానుయెడల కెనడాప్రభుత్వం గత సంవత్సరములో ప్రకటించిన శ్రేష్ఠత్వము ఇంకను రద్దుకాకుండా అమలులో నున్నందున కెనడాకు జపాను యింకా శ్రేష్ఠరాజ్యంగానే ఉంది

రాష్ట్రంలో పెట్రోలు పరిస్థితి

మదరాసు, జనవరి 8 కేరసినను తీసివేసిన తరువాత గ్యాసు బస్సులను పెట్రోలు బస్సులుగ మార్చుట ఎక్కువ అయినదనీ, తత్కారణముగ పెట్రోలు వాడకము ఎక్కువ అయినదనీ రవాణా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు విలేఖరులకు తెలిపిరి

యూరపు రాజ్యాల సమితి సలహాసంఘం
ఏప్రిల్‌లో పారిస్‌లో సమావేశం కావచ్చు

బ్రసెల్స్, జనవరి 7 యూరపు రాజ్యాల సమితి సలహాసభ బహుశా ఏప్రిల్ నెలలో పారిస్‌లోతిరిగి సమావేశ మౌతుందని యూరపుసమితి కార్యదర్శి నేడిక్కడ ప్రకటించెను

యూరపు సలహాసభ అధ్యక్షుడు పాల్ హెన్రీ స్పాక్ అధ్యక్షతక్రింద కార్యనిర్వాహకవర్గంవారు తెలిజియం పార్లమెంటు భవనంలో ఒకచోటలో తరోజున సమావేశం జరిపి, యూరప్‌సమితి సభ్య దేశాలన్నిటిలో యూరపియన్ చట్టాలు అమలుపరచే ప్రణాళికపై చర్చించిరి

తత్ప్రణాళిక ననుసరించి యూరపు రాజ్యాలసమితి రెండుసభలు కలిగిన 'యూరపియన్ పార్లమెంటుగా' ఏర్పడుతుంది విదేశాంగ మంత్రులసంఘం ఉన్నతాధికారిగాను, సలహాసభ క్రింది సభగాను పనిచేయగలవు అనాడు యూరపుకంటికి వర్తించే చట్టాలు చేసే అధికారం ఆ ఉభయసభలకుఉంటుంది

సలహాసభ పారిస్‌లో నియమించిన ఉపసంఘం ఆప్రతిపాదనలను ఆమోదించినది కార్యనిర్వాహకవర్గం కూడా ఆమోదించిన తరువాత వాటిని విదేశాంగ మంత్రుల సంఘానికి సమర్పించడమ మాతుంది.

ఎన్నికలలో షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను పోటీ

కాకినాడు, జనవరి 7: కాకినాడ జనరల్ ఎలెక్షన్లలో షెడ్యూల్డు తరగతుల ఫెడరేషనువారు స్వతంత్రముగా పోటీ చేసెదరని ఆ సంస్థ కార్యదర్శి శ్రీ పి ఎస్ కాశీభోజ్ గారు నేడిచ్చట చెప్పిరి

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు

మదరాసు, జనవరి 8 ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 10 తేదీన బయలుదేరి మెంగుళూరు వెళ్లి 16 తేదీవరకు దక్షిణ కనరా జిల్లాలో పర్యటించి 17 తేదీ ఉదయం మదరాసు చేరెదరు

రక్తహీనమా?

బలహీనతా, నిస్సత్తువా గోడ కింద వెంటనే రక్తోజ్ వేసికుండి. రక్తోజ్ మంచి కొత్త రక్తపు మీద పుష్కలంగా కల్గించి కళ కళలాడే ఆరోగ్యం చేకూర్చగల శక్తివంతమైన ఆయుర్వేద బలవర్ధక ఔషధము కొద్దిరోజులలోనే మీ ఉత్సాహం, బలము పెరుగుతవి

రక్తోజ్
పుష్టిగల కొత్త నెత్తురునిస్తుంది
డాక్టర్ ఆయుర్వేదాచార్య భాస్కరీలిమిటెడ్
హైదరాబాద్-డక్కన్,
ఆంధ్ర జిల్లాలకు సోల్ ఆర్గనైజరు
శ్రీ పి కే మూర్తి, బిల్డింగ్‌హాంపేట విజయవాడ
డిస్ట్రిబ్యూటర్స్:
వెంకటరమణ మెడికల్ హాల్, విజయవాడ

CATARACT
Try

రేడియో

జనవరి 11 గురువారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ (రి) 7 30 కీరుంతిలా ఆనందరావు 8 ఆంగ్లమున వా॥ 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 చిత్రవాణి (రి) ద్రోహి, కృష్ణప్రేమ, లైలామజ్నూ, చెంచులక్ష్మి, తిల్లి ప్రేమ, హుమయూన్, పహాడీ అక్ మేలా 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 వయోలిన్ నిలయ విద్వాంసుడు 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా 5-30 కీరుంతిలా ఆనందరావు 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) కృష్ణకుమారి ఎ. వి. కోమల. 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-30 చిరుతొండనంబి ఆఖ్యానము రచన ఎన్ వి ఆర్. కృష్ణమాచార్య 8 శాస్త్రోపన్యాసం (రి) ఘంటసాల కళ్యాణ మూర్యకుమారి విశ్వేశ్వరమ్మ 8 15 (వి) వరకు 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతమంజరి (రి) బాలసరస్వతి రాజేశ్వరరావు 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ. 7 స్వాగతము. 7-30 కె. రంగస్వామి 8 ఆంగ్లమున వా॥

మ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 సుహీశాలమండలి ఏ వి రేలి త్రిగేయం ఆర్య బోధగీతము ప్రసంగం ఇయలిసై వాద్యము ఇవి చేసిమాడండి పేరు కేవగ పంటకములు ప్రసంగం. పి ఎస్ ప్రకాశమ్మ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1 50 ఫిలిం సంగీతం (రి) 2-10 (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 కె ఎస్ స్వామినాథన్ వాద్యస్వరం. 6. ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము ఆంగ్లమున 6-30 వి. ఆర్ చంద్రు 7 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 7 80 తమిళమున ప్రసంగం. 7-45 (వి) వరకు 8-15 కాగం కాసం పల్లవి. కున్నక్కుడి వైద్యనాథయ్యర్ గాత్రం 8. ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం. 9-30 (వి) వరకు 10 పాశ్చాత్యసంగీతం(రి) 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 అనంతలక్ష్మి శంకరన్ (రి) 7-30 (ఎ) వరకు

మ॥ 12 కాశ్మీరుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము. అపూర్వనిర్మాణములు. హాంచీ స్థూపము ప్రసంగం సంగీతపాఠము. 1 శ్రీ సుసంగీతం (రి). 1 30 (ఎ) వరకు. 1 40 ఫిలిం సంగీతం (రి) 1 50 తెలుగున వా॥ 2 మ్రిలుబాలనిలయ విద్వాంసుడు 2 15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు మన రాష్ట్రాంగవిధానము ప్రాథమిక పుస్తకాలు ప్రసంగం జాతీయ నిర్మాణశాఖలు వ్యవసాయశాఖ ప్రసంగం పాఠశాలదినచర్య. 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు మానవుని నివిస్తాయి గాడీడు. ప్రసంగం, ప్రశ్నలు, జవాబులు, ఆటలు.

సా॥ 5-30 (ఎ) వరకు 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి విమల భారత కవికొండల గేయం విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 కాలం మార్చు బహిరంగసభలు మెట్కాపాటి బరసింహశాస్త్రి ప్రసంగం 7-45 గీతమంజరి (రి) 8 0 కన్నడదేశ జానపదగేయాలు 8-15 (ఎ)వరకు 9-30 పురాణం పుగ పోత్తమశాస్త్రి 10-0 సినిమాపాటలు (రి) 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 నేటి కార్యక్రమసమీక్ష. 7-20 వయోలిన్ నిలయ విద్వాంసుడు. 7-30 వాద్యసంగీతము. 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 ఎఫ్ జానకీదేవి 8-30 కిల్లుబా, రామసింగ్. 8 40 త్యాగరాజ్గ్రామి 8-50 కిల్లుబా, రామసింగ్

మ॥ 12 30 మిలేజాలేగానే (రి) 1-0 శ్రీ పంచాక్ (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 భావగీతాలు (రి) 1-50 తెలుగున వా॥

సా 5-30 బాలవినోదం మార్కోపోలో పంచారాము ప్రసంగం కప్పకళ, ప్రశ్నావళి బాలగోష్ఠి 6-0 ఆంగ్లమున వార్తలు స్థానిక ప్రకటనలు 6 20 హారంగి కయూంహుస్సేన్ఖాన్ 6-35 తుమ్రీ శ్యాబాల్గ్రామి 6 45 గ్రామసీమ భక్తులు చైతన్యుడు ప్రసంగం ఎం. వెంకటాచారి దాశరథీ పద్యాలు ఎం వెంకట్రావు 7-0 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ పరాజయం నాటిక రచన శ్రీ సత్యనారాయణమూర్తి వయోలిన్ పై జానపదగీతం విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 8-15 ఉర్దూ ప్రసంగము 8-30 సితార్ శ్రీ. ఇ జానుల 8.40 ఆంగ్ల ప్రసంగం 9 0 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9-30 ఉర్దూలో నాటిక 10-0 భయ్యాల్ శ్యాబా విల్గ్రామి 10-15 ముగింపు.

దక్షిణ ఇండియాలో పారిశ్రామికాభివృద్ధి

శ్రీ మెహతాబ్ ప్రశంస

'స్టాండర్డు మోటార్స్ ఫాక్టరీ' శంఖు స్థాపనోత్సవం

చెన్నపట్నం, జనవరి 9 స్టాండర్డు మోటార్సు కంపెనీ (ఇండియా) ఫాక్టరీ శంఖుస్థాపనోత్సవమును నిన్న సాయంత్రం వండలూరులో యూనియన్ ప్రభుత్వ పరిశ్రమలు వాణిజ్యశాఖల మంత్రి శ్రీ హరే కృష్ణ మెహతాబ్ గారు జరుపుచూ దక్షిణ దేశం నిలకడగా పారిశ్రామికాభివృద్ధి బడయుచున్నందుకు ప్రశంసించిరి.

ఈ దేశంలో అనుకూల స్థితిగతులు ఏర్పడితేగాని కొత్త పరిశ్రమలు స్థాపించుట సాధ్యపడదని సంతోషము పడేవారి ధోరణి నిరసిస్తూ దక్షిణదేశంలో అట్టి అధైర్యము గాని భీరుత్వము గాని తన దృష్టికి రానందుకు శ్రీ మెహతాబ్ గారు సంతసము తెలిపిరి

స్టాండర్డు మోటార్సు కొత్త ఫాక్టరీల నిర్మాణమునకు వండలూరులో స్థలము ఏర్పాటు అయియున్నది.

యూనియన్ మంత్రి శ్రీ మెహతాబ్ గారికి స్టాండర్డు మోటార్సు చెందిన పిడబ్ల్యూ బంగ్ హామ్, వెన్నెట్ డబ్ల్యూ టీ ఛేర్మన్ శ్రీ కే గోపాలకృష్ణన్, శ్రీ ఆర్. వి ఆర్. శాశాచారి, శ్రీ కే. వి శ్రీనివాసన్ గార్లు స్వాగతమొసగిరి.

శ్రీ మెహతాబ్ గారు రాగానే తిరువల్లిక్కేణి జాతీయబాలికాపాఠశాల విద్యార్థినుల గౌరవవందనమును స్వీకరించిరి

సభకు విచ్చేసిన పలు ప్రముఖులలో పరిశ్రమల మంత్రి శ్రీ కె పెరుమాళుస్వామిరెడ్డి ఏ రామస్వామి మొదల్యార్లు, పరిశ్రమలడైరెక్టరు శ్రీ యం టి. రాజా గార్లు యుండిరి

శ్రీ కే గోపాలకృష్ణన్ గారు మంత్రిగారికి స్వాగతము తెలుపుతూ భారత దేశమందు మోటారుబండ్ల నిర్మాణ పథకము లో యీ ఫాక్టరీ ప్రాతిపదిక యగునని, ఫాక్టరీనిర్మాణము పూర్తిఅయినపుడు అది ప్రాచ్య దేశాలలో ఉత్తమైన ఆధునిక ఫాక్టరీలలో శాశ్వతి యగునని ఆశించిరి కంపెనీకి ఎక్కువడబ్బు యున్న సమయములో ఫాక్టరీపనివారికి వండలూరు సమీపమున 10 ఎకరముల స్థలములో గృహములు కట్టియివ్వవలెనను ఉద్దేశ్యమున్నదని.

మోటారు పరిశ్రమకు ప్రభుత్వప్రోత్సాహము కావలసియున్నది. అట్టి ఆదరాభిమానములతోను స్టాండర్డు మోటారుకంపెనీ సహాయ్యముతోను భారతీయులు నిర్వహించే యీ ఫాక్టరీ ఎల్లరూ గర్వింపదగినది గానుండగల్గునని శ్రీ గోపాలకృష్ణన్ గారు ఆశించిరి

శ్రీ మెహతాబ్ గారు ఫాక్టరీ శంఖుస్థాపనోత్సవం జరుపుచూ యిట్లనిరి—

"దక్షిణదేశము ఢిల్లీకి దూరంగా నుండుట దానికి కొంతమేలు కలిగినదని తలుపవలెను ఢిల్లీ సమీపమున నున్నవారు యేదో విధమున పర్మిట్లు సంపాదించి ధనార్జనము చేసుకొనవెంచుచున్నారు గాని కొత్త పరిశ్రమల స్థాపింప తలపెట్టకున్నారు అయితే దక్షిణదేశంమాత్రం పరిశ్రమల స్థాపనలో ముందంజ వేస్తున్నది. నిన్నటినుండి యీ మార్గంలో దాక్షిణాత్యుల కృషిని నేను చూడ గల్గితిని అయితే ఎవరైనా కలతపడుగాని పొంగకైనగాని వల్లకే కొన్ని స్థితిగతులు చేపూరితే తప్ప కొత్త పరిశ్రమల స్థాపనము సాధ్యపడదనే అభిప్రాయము పడేవారి తెలిపే ప్రజలను చూడగలరు అట్టి ప్రచారము కాకు పరిపడదు నేను యిక్కడికి వచ్చి ఆశేష సంఘాలవారిని వాణిజ్య సంస్థలను కలుసుకొన్నమీదట దక్షిణదేశంలో మాంద్యము గాని యేవిధమైన కీర్యాదులుగాని ఉన్నట్లు తెలియరాలేదు. పారిశ్రామికాభివృద్ధి విషయంలో దక్షిణదేశం పరిణామ పంథాలో పోవడుస్తున్నదనే విషయమై కాకు సంశయం లేదు మీ ప్రయత్నమునకు విజయము కలుగునని ఆశిస్తున్నాను మీకు కావల్ల వ్యక్తిగతముగాగాని ప్రభుత్వ పక్షమునని హామీలో గాని కావలసిన సహాయ్యము చేయుటానికి నేను సిద్ధముగా నున్నాను నువ్వు కీర్యాదులకేకములను వినియున్నాము కాటివల్ల ఎవరికీ యిట్టి ప్రయోజనము లేదు మనము స్థితిగతులను సరిగా అవగాహనం చేసుకొని పని చేయవలెను ఊరక నిరుపయోగమైన విధమున విమర్శలు చేయుటతో తృప్తి పడరాదు మేము వివిధ పరిశ్రమల అభివృద్ధి ఆలోచించే నిమిత్తం పలు కమిటీలు వేయ నెంచినపుడు ఇంజనీరింగ్ పరిశ్రమ కమిటీ సభ్యుడై యుండుటకు దక్షిణాదివండి యే పేరును ఎవరూ సూచింప లేకపోయిరి కాని నేను యిక్కడికి వచ్చిన తరువాతి యీ పరిశ్రమతో సన్నిహిత సంబంధము గలవారు పెక్కుమంది ఉన్న సంగతి కాకు తెలిసినది దక్షిణదేశానికి వచ్చినమీదట కాకు అనేక సంగతులు తెలిసెను ఈ పరిశ్రమకు సంబంధించి వంతివరకు మాకు సలహా యివ్వటానికి డా॥ ఏ రామస్వామి మొదల్యారుగారిని ఎంచుకొనియున్నాము వారు సర్వసమర్థులు, అనభిజ్ఞులు ప్రభుత్వమువారికి యిదేవిధమైన సలహా లివ్వగల నిపుణులు సహాయపడగలరనినమ్ముచున్నాను

సి. డబ్ల్యూ బింగ్ హామ్ గారు వందనము లర్పించుచూ, యీ నూతన ఫ్యాక్టరీకి ఇంగ్లాండులోని స్టాండర్డు మోటార్సు కంపెనీ వారు సర్వసహాయ్యము సంపగి చేయుగాక కొనగలదని.

క్రీడారంగం

ఇంటర్ యూనివర్సిటి క్రికెటు ఫైనల్

మైసూరు 4 వికెట్లకు 275 పరుగులు

హైదరాబాద్, జనవరి 8 ఇంటర్ యూనివర్సిటీ దక్షిణప్రాంత క్రికెటుటూర్నమెంటు ఫైనల్స్‌లో నేడు ఆట రెండవ రోజున మద్రాసు జట్టులోని మిగిలినవారందరు అవుటయి మొదటి ఇన్నింగ్సులో మొత్తము 330 పరుగులు చేసిరి ఆతర్వాత మైసూరు జట్టు బాటింగు చేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపి వేసే సమయానికి 4 వికెట్లనష్టమునకు 275 పరుగులు చేసిరి విశ్వనాథ్ 48, ఎల్ టి సుబ్బు 61 పరుగులు చేసిరి బి ఆర్ పటేల్ 122, ఎల్ టి ఆదికేశ 16 పరుగులతోను అడుచుండిరి

జెంషెడ్పూర్ క్రికెటుఆట 'డ్రా'

జెంషెడ్పూర్, జనవరి 8 బహారూనార్కరు జట్టుకు-కామన్వెల్త్ జట్టునకు మొన్న ఇక్కడ ప్రారంభమైన క్రికెటుఆట నేడు 'డ్రా' అవటంతో ముగిసింది. గవర్నరుజట్టు మొదటి ఇన్నింగ్సులో 198, రెండవఇన్నింగ్సులో 9 వికెట్లకు 248 పరుగులు చేసి డిక్లేర్ చేసినది కామన్వెల్త్ మొదటిఇన్నింగ్సులో 8 వికెట్లకు 348 పరుగులుచేసి డిక్లేర్ చేసెను రెండవ ఇన్నింగ్సులో చేటిపాయంకాలం ఆట నిలిపి వేసేసమయానికి 2 వికెట వదమునకు 40 పరుగులు చేయుటతో ఆట 'డ్రా' అయినది.

మద్రాసు క్రికెటుటెస్టు సమీక్ష

రేడియో ప్రసారము

మద్రాసు, జనవరి 8 ఇక్కడ కామన్వెల్త్ జట్టుకు, మదరాసు గవర్నరుజట్టుకు మూడురోజులు జరిగే క్రికెటుఆటసమీక్షను, క్రికెటు వాల్లవటెస్టుసమీక్షను మదరాసు రేడియో ప్రసారంచేయును జనవరి 18 నుండి ప్రారంభమగు గవర్నరు జట్టుతో ఆట సమీక్షను ఆ మూడు రోజులు ఉదయం 12 గంటలనుండి 1 వరకు సాయంకాలం 3 గంటలనుండి 5 గంటలవరకు వినవచ్చును ఈ ఆటను సమీక్షించేవారు పి ఆనందరావు, కె బి చెర్డ్ సెల్ ఇండియాజట్టుకు, కామన్వెల్త్ జట్టుకు 19 నుండి జరిగే వాల్లవటెస్టు ఆట సమీక్షను ఆ 5 రోజుల ఉదయం 10 గంటల 45నిలనుండి 1 గంటవరకు, మధ్యాహ్నం 2 గంటలనుండి 5 గంటలవరకు వినవచ్చును టెస్టు ఆటను సమీక్షించేవారు పి. ఆనందరావు కెరీ సర్వాధికారి సభదరాజు ఈ ప్రసారములు 270 3, 31 28 మీటర్ల మీద చేయబడును

కామన్వెల్త్ జట్టుతో ఆడే ప్రధాన మంత్రి జట్టు

బొంబాయి, జనవరి 8 అస్సాం భూకంప బాధిత సహాయనిధికొరకు కామన్వెల్త్ జట్టుకు, ప్రధానమంత్రి జట్టుకు మార్చి నెల 8, 4, 5, 6 తేదీలందు క్రికెటుఆట జరుగును ప్రధానమంత్రి జట్టులో ఇండియా, పాకిస్తాన్, సింహళములలోని ఆటగాళ్లుందురు దీనికి విజయమర్చెంట్ కాయకడుగా నుండును జట్టులోని వారి పేర్లు - విజయ మర్చెంట్ (కెప్టెన్), అబ్దుల్ హఫీజ్ కార్దార్ (వైస్ కెప్టెన్), ఎస్. ముష్తక్ అలీ, పి ఎస్ జాయుడు, విజయహజారే, రుస్సీమోడి, మాంటీ బెర్జీ, ఇమ్తియాజ్ అహమ్మద్, ఖాన్ మహమ్మద్, డీకోయ్సా, జయసింగ్, 12వ వాడు పి జోషి.

మద్రాసు ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జనవరి 9: ఇక్కడ జరుగుతున్న అలిండియా ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిన్న సాయంకాలం బింగో ప్రోర్సుక్లబ్బు జట్టుకు, మైసూరు స్టేటు పోలీసు జట్టుకు తిరిగి 'డ్రా' అయినది. రెండు పక్షములు చెరి ఒక గోలు చేసినవి

ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్

బాంగ్లూర్, జనవరి 8 ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టూర్నమెంటులో నేడు మద్రాసు, మైసూరు నకు 8 2 స్కోరుతో ఓడించెను. నేడు మద్రాసు మైసూరులకు జరిగిన రెండు సింగిల్సుఆటలలోను మద్రాసు గెలుపొందెను ఉదయకుమార్, బసవరాజున, సి రామకృష్ణ, సచ్చిదానందం, ఓడించిరి ఆతర్వాత సెమీ ఫైనల్సులో మద్రాసు, సింహళంజటును 8-0 స్కోరుతోను, నాగపూరు, బరోడాను 8-0 స్కోరుతోను ఓడించినవి ఇప్పుడు మద్రాసు, నాగపూరులకు 10 11 తేదీలందు దక్షిణప్రాంత ఫైనల్ ఆట జరుగును.

వేటపాలెంలో చెడుగుడు టూర్నమెంటు

వేటపాలెం, జనవరి 7 ఇక్కడ జనాబ్ షేక్ అబ్దుల్ కరీం గారి జ్ఞాపకార్థముగ డిసెంబరు 24 నుండి జరిగిన ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలు 8 వ తేదీతో ముగిసినవి ఇందులో 82 జట్టులు పాల్గొన్నవి కాని పేర్లుయిచ్చిన జటులలో గొప్ప ఆటగాళ్ళు

తిరువాత అతిథులు అల్పాహారమిందు జరగించిరి

పరిశ్రమల మ్యూజియం సందర్శనము

శ్రీ మెహతాబ్ గారు శ్రీ కె పెరుమాళ్ స్వామిరెడ్డిగారితో కలిసి నిన్న సాయంత్రం మూంబాయిలో గల పరిశ్రమల మ్యూజియమును దర్శించిరి యూనియన్ మంత్రిగారికి శ్రీ యం కాసిరెడ్డి, శ్రీ యస్ వేణుగోపాల్ గారు స్వాగతమొసగిరి.

ఏనుగపిల్లలను కన్న వరాహం!

కల్లేపల్లి, జనవరి 4 ఇచ్చటికి సమీపమున నున్న రేగాగ్రహారములో కక్కల సోములు అనువాని ఇంటిలోని పందికి ఈనేళ మూడు ఏనుగు పిల్లలు, నాలుగు పందిపిల్లలు పుట్టినవి. ఈ ఏనుగు పిల్లలకు తొండములు, పెద్దపెద్ద చెవులు వున్నవి. (ఒ వి)

ఆటలో ఓడిపోయినవారు తెనాలి అప్పారావు జట్టు కారంసు (ఇద్దరు) గెలుపొందినవారు విజయవాడ షేక్ మహబూబ్ జట్టు ఓడిపోయినవారు. మంగళగిరి జి వెంకటేశ్వరు జట్టు (సింగిల్సు) గెలుపొందినవారు మంగళగిరి జి వెంకటేశ్వర్లు ఓడిపోయినవారు విజయవాడ రతిన్‌లాల్

సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా గెలుపు

సిడ్నీ, జనవరి 9 ఇంగ్లండుకు ఆస్ట్రేలియాకు యిక్కడ జరుగుతున్న క్రికెటు మూడవ టెస్టులో నేడు ఆట పాడ్డవరోజు ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండును ఇన్నింగ్సు 18 పరుగులతో ఓడించెను నిన్న సాయంకాలం ఆట నిలిపి వేసే సమయానికి ఆస్ట్రేలియా 6 వికెట్లకు 862 పరుగులు చేసిరి నేడు ఆ జట్టు బాటింగు చేయటం కొనసాగించి అందరూ అవుటయి మొత్తం 426 పరుగులు చేసిరి ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సులో 290 పరుగులు చేసియున్నది తిరిగి రెండవసారి బాటింగుచేసి యీజట్టు అందరు అవుటయి మొత్తం 128 పరుగులుమాత్రం చేసిరి

మద్రాసు విద్యాప్రదర్శనము

మదరాసు, జనవరి 9: విద్యార్థులను పత్రాలుగ తయారుచేయుటకై విద్యా విధాన దృక్పథము మారి ఉపాధ్యాయులు విద్యార్థులలో కృషి ఎక్కువ కావలసియున్నది అదీగాక పాఠశాలలు కేవలం పరీక్షాకేంద్రములుగ వుండక స్వతంత్రభారతి పౌరులకు అవశ్యకమైన శీలము క్రమశిక్షణ ఒపరు అభివృద్ధి కేంద్రములుగ మారవలెనని ముఖ్యమంత్రి శ్రీకుమారస్వామిరాజా నిన్న ఉదయం పైదాపేట టీచర్సు కళాశాలలో తృతీయ మదరాసు విద్యా ప్రదర్శనమును ప్రారంభించుచూ చెప్పిరి

గత రెండు సంవత్సరములలో ఈ ప్రదర్శనము స్వదేశీ ప్రదర్శనముతో జరుపుచుండిరి ఈ సంవత్సరము ఆప్రదర్శనము లేనందున విడిగ పైదాపేట కాలేజీలో ఏర్పాటు చేసిరి

ప్రదర్శన ప్రారంభోత్సవమునకు విద్యామంత్రి మాధవమీనన్, విద్యాశాఖ డైరెక్టరు శ్రీడి యస్ రెడ్డి శ్రీవి ఆర్ రంగనాథ మొదలియార్, డి, ఇ ఒ మహమ్మద్ ఉజ్మాన్ వచ్చిరి

టీచర్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీయండి పాల్ స్వాగతమిచ్చిరి శ్రీడి యస్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చుచూ ఈ ప్రదర్శనము ప్రేక్షకులకు విశేష మేగాక అనేక విషయములను తెలుసుకొనుటకు అవకాశము పుంటుందనిరి.

మదరాసు గవర్నరుగారు పంచదేశము పంపుచూ రాష్ట్రములో 85 లక్షల పిల్లలకు పుమారు 20 లక్షల జరోజనులకు విద్యజ్ఞానలనీ యున్నదనియు, ఇందుకు ప్రజలు యావత్మంది సహకారము అవసరమని తెలిపిరి

ముఖ్యమంత్రి మాట్లాడుచు పునర్నిర్మిత విద్యావిధానమందు విద్యార్థులశారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి అవసరమగు విద్యాబోధకు ఏర్పాట్లు వున్నవనిరి

నగరములో నీటి సప్లయి

మద్రాసు, జనవరి 8: గత శాంతము నుండి నగరమునకు నీటి సప్లయి 18 మిలియను గాలనులకు తగ్గించిరి పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటువారు రెడ్‌హిల్సు, పోండి నగరమునకు ఒక పూటకు సరిపడు నీటిని ఆపేశారంది ఆయా కాలువ సప్లయి చేయుచున్నారు.



"ఉచితంగా లభించే, "ఆరోగ్యానికి ముఖ్యమైన ఆహారం" అనే పుస్తకం కోసం, ఏమీ వ్రాయవలసనవసరంలేదు కారన్ ప్రోడక్ట్సు కంపెనీ (ఇండియా) లిమిటెడ్, పోస్టు బాక్సు నెంబరు 1[illegible] బొంబాయి 1, అని ఒక్క పంక్తి వ్రాస్తేచాలు, మీకు తపాలా ఖర్చులేకుండానే ఆపుస్తకం వస్తుంది

గ్లూకోవిటా గ్లూకోజ్-డి

శక్తిని వృద్ధిపరచు ఆహారము

CR-23 Telugu



భానుమతి, రంజన్, టి. ఆర్. రామచంద్రన్, సూర్యప్రభ, నటించిన చిత్రం.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, Madras.